# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -25 శనివారం 7-10-2023 పేజీలు -4. వెల రూ.2/-



## సుశాంత్ మరణం నన్ను కుంగదీసింది

8లో

## బీజేపీ శ్రేణులు ఆశించినస్థాయిలో పనిచేయడం లేదు..!

- బీజేపీ గొంతుకగా మారి ప్రజల పక్షాన పోరాడాలి
- బీజేపీకి ఓటేయాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు
- కేసీఆర్ సర్కార్‌పై విసిగిపోయారు
- బీజేపీ స్టేట్ కౌన్సిల్ సమావేశంలో బండి సంజయ్



2లో

## నక్సలిజం మానవాళికి శాపం



- నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తాం
- పౌరుల మరణాల సంఖ్య 90 శాతం తగ్గింద
- నాలుగు దశాబ్దాలలో అతి తక్కువ హింస, మరణాలు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- వామపక్ష తీవ్రవాదంపై పలు రాష్ట్రాలతో సమీక్ష

వివరాలు 2లో

# ఇప్పటి వరకు చేసింది కేసిఆరే..

- మళ్ళీ వచ్చేది కేసీఆరే.. ఏం చేయాలన్నా కేసిఆరే చేస్తారు
- ఎవరెవరికి ఏం చేయాలో కేసీఆర్ ఆలోచిస్తున్నారు
- తొందరలోనే శుభ వార్త వింటారు
- ఖిల్లా వరంగల్ పర్యటనలో మంత్రి కేటీఆర్
- ఏం చేశారని ఓట్లు అడుగుతారు?
- కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నిలదీసిన కేటీఆర్



వరంగల్,అక్టోబర్6 **జనవాహిని** జిల్లా వరంగల్ లో తూర్పు నియోజకవర్గ సంక్షేమ సభలో మంత్రి కేటిఆర్ మాట్లాడుతూ.. ఒకే రోజు 15 వేల మందికి సంక్షేమ పథకాలు మంజూరు పత్రాలు అందజేసిన ఘనత సీఎం కేసీఆర్ ది అని పేర్కొన్నారు. కేసీఆర్ అంటేనే సంక్షేమం.. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు కేసిఆర్ ను చూసి కాంగ్రెస్ బిజేపి నాయకులు వ్యవహరిస్తున్నారు.. ఎవరో వచ్చి ఏదేదో చేస్తామంటే ఆగం కాకండీ అని ఆయన చెప్పారు. తొందరలోనే శుభ వార్త వింటారు.. ఎవరెవరికి ఏం చేయాలో కేసీఆర్ ఆలోచిస్తున్నారు.. ఇప్పటి వరకు చేసింది కేసిఆరే.. మళ్ళీ వచ్చేది కేసీఆరే.. ఏం చేయాలన్నా కేసిఆరే చేస్తారు అని



మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికలు రాగానే పొలిటికల్ టూరిస్టులు వస్తారు అంటూ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేవలం ఓట్లు కోసం ఎన్నికలప్పుడు వచ్చే నాయకులను నమ్మకండి.. మేము 9 ఏళ్ళలో ఏం చేశామో చెబుతూ ఓట్లు అడుగుతున్నాం.. వాళ్ళు ఏం చేశారని ఓట్లు అడుగుతారో చెప్పాలి అని ఆయన డిమాండ్ చేశారు. పదేళ్ళలో ఏది అడిగినా ఇచ్చింది కేసిఆరే.. ఆయనకు అండగా ఉంటామని చెప్పండి.. బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి అని మంత్రి కోరారు. రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే.. ఏం చేయాలన్నా కేసిఆరే చేస్తారు అని మంత్రి కేటిఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్–బీజేపీ నాయకులు చెప్పే మాటలు నమ్మితే మీరు ఆగమవుతారు

## సిక్కింలో వరదల వల్ల అతలాకుతలం

- 100 మంది గల్లంతు.. కొట్టుకుపోయిన వారికి ఎన్‌డిఆర్ఎఫ్ గాలింపు
- గల్లంతైన వారిలో 23 మంది ఆర్మీ –సిబ్బంది మృతదేహాలు లభ్యం
- 15 మంది జవాన్ల కోసం తీవ్ర అన్వేషణ
- 1,471 పర్యాటకులను రక్షించిన ఆర్మీ సిబ్బంది
- వరదల వల్ల 80శాతం పూర్తి ప్రభావం



సిక్కిం,అక్టోబర్6 **జనవాహిని** ఈశాన్య రాష్ట్రం సిక్కింలో ఆకస్మిక వరదల ఘటనలో మృతి చెందిన వారి సంఖ్య 21కి పెరిగింది. ఈ వరదల్లో 100 మందికిపైగా గల్లంతయ్యారు. వందలాది ఇళ్లు దెబ్బతిన్నాయి. పలు ప్రధాన వంతెనలు, రోడ్లు దెబ్బతిన్నాయి. మరోవైపు వరద ప్రవాహంలో కొట్టుకుపో యిన వారికోసం ఎన్టీఆర్ఎఫ్, రెస్క్యూ బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సిక్కింలో ఆకస్మిక వరదలు సంభవించిన విషయం తెలిసిందే. ఉత్తర సిక్కింలోని లోనాక్ సరస్సు ప్రాంతంలో మంగళవారం అర్ధరాత్రి సమయంలో కుంభవృష్టి వర్షం కురిసింది. దీంతో లాచెన్ లోయలోని తీస్తా నదికి భారీగా వరద వచ్చి చేరడంతో నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో నది బేసిన్‌లో అర్ధరాత్రి దాటిన తర్వాత 1:30 గంటల ప్రాంతంలో ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ వరదల్లో మొత్తం 21 మంది ప్రాణాలు కోల్పోయారు.

సుమారు 103 మంది గల్లంతయ్యారు. వారిలో 22 మంది ఆర్మీ సిబ్బంది కూడా ఉన్నారు. దీంతో రంగంలోకి దిగిన ఇండియన్ ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టారు. గల్లంతైన వారి కోసం విస్తృతంగా గాలింపు చేపడుతున్నారు. ఈ వరదల్లో గల్లంతైన 23 మంది ఆర్మీ సిబ్బందిలో ఏడుగురి మృతదేహాలను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వేర్వేరు ప్రాంతాల్లో మృతదేహాలు లభ్యమయ్యాయి. మరొకరిని సురక్షితంగా రక్షించారు. తప్పిపోయిన 15 మంది జవాన్ల కోసం అన్వేషణ కొనసాగుతోందని ముఖ్యమంత్రి

మిగతా 2లో

## ఉద్యమ సమయంలో హనుమకొండ కదనరంగం

- పార్టీకి బలాన్నిచ్చేది వరంగల్
- ఉద్యమానికి ఊపిరిలూదింది ఓరుగల్లునే
- సంక్రాంతికి వచ్చే గగ్గిరెద్దుళ్లను నమ్మొద్దు
- ఓరుగల్లుకు ఎప్పుడూ రుణపడి ఉంటా
- బహిరంగ సభలో మంత్రి కెటిఆర్



వరంగల్,అక్టోబర్6 **జనవాహిని** : తెలంగాణ ఉద్యమ సమయంలో వరంగల్, హనుమకొండనే కదన రంగమైంది.. ఉద్యమానికి కేంద్ర బిందువైంది అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. పార్టీకి ఎప్పుడు బలం కావాలన్న మనం అతిపెద్ద ప్రజాగర్జన, బహిరంగ సభ ఇదే వరంగల్ గడ్డ, హనుమకొండ నియోజకవర్గంలో పెట్టుకున్నాం. 23 ఏండ్లలో ఎన్నో

మిగతా 2లో



2లో

## సినిమా వాళ్లు భయంతో ఉన్నారు

× మొండి వాడ్ని కాబట్టి.. నేను స్పందించాను
ఇక, సీట్లు కేటాయింపు అనేది బహుత్ దూర్ కీ బాత్
జీ-20 సదస్సు జరుగుతున్నప్పుడు చంద్రబాబును అరెస్ట్ చేశారు
జనసేన అధినేత పవన్ కల్యాణ్

## ఆశ్చర్యపోయేలా బ్రేక్‌ఫాస్ట్

- స్కూల్ విద్యార్థులతో కలిసి హరీశ్‌రావు అల్పాహారం
- 1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం
- బ్రేక్‌పాస్ట్ పథకాన్ని ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు

రంగారెడ్డి,అక్టోబర్6 **జనవాహిని** సీఎం కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని మంత్రి హరీశ్ రావు లాంఛనంగా ప్రారం భిం చారు. రంగారెడ్డి జిల్లా రావిర్యాల జిల్లా పరిషత్ పాఠశాలలో మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి ఈ కార్యక్రమాన్ని ఆరంభించారు. విద్యార్థులకు అల్పాహారాన్ని వడ్డించారు.



# బాబు కేసులతో మాకేం పని

అమరావతి,అక్టోబర్5 తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునా యుడుకేసుల గురించి ప్రధాని నరేంద్రమోదీతో మాట్లాడాల్సిన అవసరం సీఎం జగన్‌కు లేదని ప్రభుత్వ సల హాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యా నించారు. ఢిల్లీ వెల్లింది కేవలం ఎపికి సంబంధించిన వ్యయహారాల గురించే తప్ప రాజకీయాల గురించి కాదన్నారు. చంద్రబాబునాయుడు కేసుల గురించి సీఎం జగన్.. ప్రధాని నరేంద్రమోదీతో మాట్లాడాల్సిన అవసరం ఏముంటుందని సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... టీడీపీ బలహీన పడిందని పవన్ చేసిన కామెంట్లను టీడీపీ నేతలు ఒప్పుకున్నారా? టీడీపీ పార్టీ బలహీన పడిందని పవన్ అన్నారు. టీడీపీని పవన్ టెకోవర్ చేస్తున్నారా చెప్పాలన్నారు. టీడీపీకి పవన్ ఎన్ని సీట్లు ఇస్తారో చెప్పాలి. కోర్టు ఆదేశాలతో చంద్రబాబు జైల్లో ఉన్నారు. రాష్ట్రానికి సంబంధించిన అంశాల గురించి జగన్ కేంద్రంతో మాట్లాడతారు. చంద్రబాబు మాజీ పీఎస్ శ్రీనివాస్ త్వరగా తిరిగి వస్తే కేసు తేలుతుంది. చంద్రబాబు శ్రీనివాస్‌ని తిరిగి రమ్మని చెప్పాలన్నారు. చంద్రబాబు కేసులో టెక్నీకల్ అంశాలపైనే మాట్లాడుతున్నారు. చిన్న పిల్లలతో సీఎం జగన్మో హన్‌రెడ్డిని, వైఎస్సార్‌ను తిట్టిస్తున్నారు.

క్రిష్ణ ట్రీబ్యునల్ సమీక్ష అంశం వచ్చిందే నిన్న. టీడీపీ నేతలు దీనిపై రాజకీయ విమర్శలు చేస్తున్నారు. కృష్ణా జలాల అంశాన్ని తిరగతోడటం సరికాదు. కేంద్ర నిర్ణయంపై టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్, అధికారులు సమీక్ష చేస్తారని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

# పేదల సొంతింటి కలను నెరవేర్చాం

**మంత్రి శ్రీనివాస యాదవ్ వెల్లడి**



మేడ్చల్,అక్టోబర్5 పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఉచితంగా ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. పార్టీలకు అతీతంగా ఇండ్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా కొర్రెములలో 720 మంది లబ్ధిదారులకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డబుల్ బెడ్‌రూం ఇడ్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. రూ.10 వేల కోట్ల వ్యయంతో లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించామన్నారు. అంతకుముందు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో 200 మంది లబ్ధిదారులకు బీసీ బంధు చెక్కులను మంత్రి తలసాని అందజేశారు. కులవృత్తుల వారికి అండగా నిలుస్తున్న బీసీ బంధు ఇస్తున్న ఒకేఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్ అని చెప్పారు. బీసీలకు అన్నివిధాలుగా అండగా నిలుస్తున్న కేసీఆర్ సర్కార్‌కు మద్దతు పలకాలని కోరారు. ఈ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నేటినుంచి ముఖ్యమంత్రి అల్పాహార పథకం

**రావిర్యాలలో ప్రారంభించనున్న సిఎం కెసిఆర్**

హైదరాబాద్,అక్టోబర్5 ప్రజా సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన కేసీఆర్ సర్కారు మరో వినూత్న పథకానికి శ్రీకారం చుట్టనుంది. రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం కోసం, విద్యార్థుల హాజరు పెంచేందుకు మరో చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. దసరా కానుకగా, అక్టోబర్ 6వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని తరగతుల విద్యార్థులకు 'ముఖ్యమంత్రి అల్పాహార పథకం' ప్రారంభం కానుంది. ఈ మేరకు సీఎం బ్రేక్ ఫాస్ట్ మెనూ ఖరారైంది. ముఖ్యమంత్రి కేసీఆర్ మహేశ్వరం నియోజకవర్గం రావిర్యాల జడ్పీహెచ్‌ఎస్‌లో ఈ పథకాన్ని శుక్రవారం ఉదయం 8:45 గంటలకు ప్రారంభించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 27,147 పాఠశాలల్లో 23 లక్షల మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందనున్నారు. పాఠశాల ప్రారంభానికి 45 నిమిషాల ముందే అల్పాహారం అందివ్వనున్నారు.

# నిరంతర విద్యుత్ మా నినాదం

నిజామాబాద్,అక్టోబర్5 రాబోయే ఎన్నికల్లో తాము కరెంట్ గురించే ప్రధానంగా ప్రస్తావిస్తామని, దీనిపై కాంగ్రెస్, బిజెపిలు సమాధానం చెప్పడానికి సిద్దంగా ఉండాలని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సవాల్ చేశారు. బిజెపి,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో విద్యుత్ సరఫరా తెలంగాణలో ఇస్తున్న నిరంతర విద్యుత్ పై చర్చకు రావాలన్నారు. కరెంట్ గురించి మాట్లాడడానికి కాంగ్రెస్ నాయకులకు సిగ్గు ఉండాలని ధ్వజమెత్తారు. దేశంలో రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని మంత్రి స్పష్టం చేశారు. రరెండు సార్లు కేసీఆర్‌ను ఆశీర్వదించి, ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రాన్ని నడుపమని అవకాశం ఇచ్చారని తెలిపారు. మళ్లీ ఎలక్షన్లు వస్తున్నాయి. ఈ తొమ్మిదిన రేండ్లలో ఏం చేశామో.. మళ్లా ఎందుకు ఓటేయాలని కోరుతున్నామో.. చెప్పడానికి వచ్చాం. మేం చేసింది, చెప్పింది నిజమైతే క ఓట్లు వేయండి. ఒక వేళ మేం చెప్పింది తప్పయితే ఓట్లు వేయకండని ఆయన అన్నారు. తాము చేసినవే చెబుతున్నామని, చెప్పినవాటికన్నా ఓ రెండు ఎక్కువే చేశామని అన్నారు. బిజెపి నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 2014లో కరెంట్, తాగు, సాగునీటి పరిస్థితి ఎట్ల ఉండే. ఇప్పుడు ఎట్ల ఉందో ఆలోచించాలని అన్నారు. .2014కు ముందు ఎలా ఉంటే ఇప్పుడు ఎలా ఉందో ప్రజలు గుర్తించాలని అన్నారు. కొత్త జల్లాలు ఏర్పడ్డ తరవాత మన కలెక్టరేట్లు ఉన్నట్లు.. ఇతర రాష్ట్రాల్లో సెక్రటేరియట్లు కూడా లేవని వేముల తెలిపారు. 2014కు ముందు తాగునీటి కోసం ఎన్నో ఇబ్బందులు ఉండేవని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ రాకముందు ఎండాకాలం వచ్చిందంటే ఎక్కడపడితే అక్కడ కుండలు, బిందెలతో ధర్నాలు జరిగేవని అన్నారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నాం. పదేండ్ల కింద 10 గంటలు కరెంట్ పోతే అడిగినోళ్లు లేరు. ఇప్పుడు 10 నిమిషాలు కరెంట్ పోతే ఆగమైపోతున్నారు. 28 రాష్ట్రాల్లో రైతులకు 24 గంటలు ఉచితంగా కరెంట్ ఇవ్వడం లేదు. కేవలం కేసీఆర్ మాత్రమే ఉచిత కరెంట్ ఇస్తున్నారు. ఎక్కడ ఉన్నది కరెంట్ మాకు కనబడుతలేదు అని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.

ఏ ఊరికి పోతరో పోండి. ఏ టైంకు పోతరో పోండి. వరుసగా నిలబడి గట్టిగా కరెంట్ తీగలను పట్టుకోండి.. కరెంట్ వస్తుందో లేదో తేలిపోతుందన్నారు. రోజుకు 6 గంటల కరెంటని చెప్పి.. ఏనాడూ ఆరు గంటలు ఇవ్వలేదు. మూడు గంటలు ఒకసారి,
మరోసారి మూడు గంటల కరెంట్ ఇచ్చేవారు. ఎరువులు, విత్తనాల కోసం పోలీసు స్టేషన్లు, దుకాణాల ముందు చెప్పుల లైన్లు దర్శనమిచ్చేవి. ఇవాళ కడుపు నిండా కరెంట్ ఇస్తున్నారు కేసీఆర్. ఇదే ప్రధాన అంశంగా ప్రజలను ఓట్లు అడుగతామని అన్నారు.

# కెసిఆర్ ఎన్డీయేలో చేరుతానన్నారా..!

(మొదటి పేజి (తరువాయి)

కోసం గాంధీ, ఉస్మానియా ఆసుపత్రికి పంపించేవారు కానీ ఇకపై నుండి ఇక్కడే సూపర్ స్పెషాలిటీ సేవలు అందుతాయని, నూతన క్యాన్సర్ బ్లాక్ నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేసుకోవడం జరిగింది. ఇకనుండి క్యాన్సర్ చికిత్స కూడా ఇక్కడే అందించబడుతుందని హరీష్ రావు పేర్కొన్నారు. ఈ ఆస్పత్రిలో 40 పడకల డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేశామని, 15 అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు

అందులో 8 మార్జిలర్ ఆపరేషన్ థియేటర్లు నిర్మించుకున్నామని, 100 ఐసియు బెడ్ లు పూర్తి సామర్థ్యంతో సేవలు అందుబాటులోకి వస్తాయని ప్రైవేట్ కి దీటుగా వైద్య సేవలు అందిస్తామని వెల్లడించారు. 30 పడకలతో ఎమర్జెన్సీ వార్డు ఉంటుందని, 23 కోట్లతో 50 పడకల సూపర్ స్పెషాలిటీ క్రిటికల్ కేర్ బ్లాకు ఏర్పాటు చేయబోతున్నామని, 875 మంది వైద్య విద్యార్థులు ఉంటారని హరీష్ రావు వివరించారు. 13 డిపార్ట్ మెంట్లలో పిజి కోర్సులు అందుబాటులో ఉన్నాయని, మరో 3 నూతన పిజి సీట్లు ఏర్పాటు చేశామని, ప్రతి ఏడాది 62 మంది పిజి విద్యార్థులకు కూడా చదివే అవకాశం ఉందన్నారు. సంపన్నుల పిల్లలే డాక్టర్ చదువు చదవాలన్న నానుడిని మారుస్తూ రైతులు, కూలీల పిల్లలు కూడా ఎంబిబిఎస్ చేసే అవకాశం ముఖ్య మంత్రి కెసిఆర్ ఇచ్చారని కొనియా డారు. నర్సింగ్, బి ఫార్మసీ కాలేజ్ లు సిద్దిపేట లో ఉన్నాయని, 280 మంది డాక్టర్లు 24 గంటలు వైద్య సేవలు అందిస్తారని, వీరితోపాటు మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తి చేసుకున్న 150 మంది డాక్టర్లు కూడా సేవలు అందిస్తారని ప్రశంసించారు. ప్రాథమిక చికిత్స నుండి ప్రాణాంతక వ్యాధుల వరకు అన్ని వైద్య సేవలు అందించబడతాయని, ఒకప్పుడు మనం నీళ్లు చూడనోళ్లం..కానీ ఇప్పుడు కరువు కూడా తెలియడం లేదని హరీష్ రావు చెప్పారు. వైద్య వ్యవస్థలో తెలంగాణ ప్రభుత్వం ఒక విప్లవం సృష్టించిందని మంత్రి హరీశ్ రావు అన్నారు. గుండెకు సంబంధించిన శస్త్రచికిత్సలు సిద్దిపేటలోనే చేసుకోవచ్చని చెప్పారు. రూ.15 కోట్లతో క్యాన్సర్ బ్లాక్‌కు శంకుస్థాపన చేశామన్నారు. దవాఖానలో 15 ఆపరేషన్



థియేటర్లు న్నాయని చెప్పారు. నాలుగో ఫ్లోర్‌లో 100 ఐసీయూ బెడ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. 30 ఎమర్జెన్సీ బెడ్స్ ఉన్నాయన్నారు. ఇకపై వైద్య సేవలకు హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. సిద్దిపేటలో డయాలసిస్ బెడ్లు 40 పెంచుతున్నామని వెల్లడించారు. రూ.23 కోట్లతో సూపర్ స్పెషాలిటీ క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. అన్నిరకాల వ్యాధులకు సిద్దిపేటలో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. స్టాఫ్ నర్సులను నర్సింగ్ ఆఫీసర్ అని పిలిచేలా జీవో ఇచ్చామని వెల్లడించారు.

# విజయ డెయిరీ మరింత పురోగతి

(మొదటి పేజి (తరువాయి)

. రోజుకు లక్ష లీటర్ల టెట్రా బిక్ పాల ఉత్పత్తి చేసేలా మిషనరీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో పాడి రైతులను ఉద్దేశించి మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. భారతదేశంలోనే అతి పెద్దదైన మెగా డెయిరీని మన రాష్ట్రంలో ప్రారంభిం చుకోవడం సంతోషంగా ఉంది. రికార్డు సమయంలో 2 సంవత్సరాల కంటే తక్కువ వ్యవధిలోనే పూర్తి చేసి ప్రారంభించుకున్నాం. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం అభినందనీయం అని కేటీఆర్ పేర్కొన్నారు. వ్యవసాయదారులు, రైతులు వ్యవసాయం మీద, పంటల ఉత్పత్తి మీద కాకుండా పాడి మీద కూడా ఆధారపడుతారని కేటీఆర్ తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రతి రైతు ఇంట్లో ఒకటో రెండు బర్రెలు, ఆవులు ఉంటాయి. ఆ కల్చర్ తరతరాలుగా ఉంది. గత ప్రభుత్వాలు విజయ డెయిరీని ప్రోత్సాహించలేదు.
పాలు పోసే రైతులను గత ప్రభుత్వాలు ప్రోత్సహించకుండా నిరుత్సాహపరిచారు. నిర్వీర్యం చేసే ప్రయత్నం చేశారు. మన కేసీఆర్ నాయకత్వంలో పాడి రైతులకు రూ. 4 ఇన్సెంటివ్ ఇవ్వడం ప్రారంభమైన తర్వాత లక్షన్నర లీటర్ల నుంచి 4 లక్షల పైచిలుకు లీటర్లు సరఫరా చేసే స్థాయికి ఎదిగింది. భవిష్యత్‌లో విజయ డెయిరీ మరింత విస్తృతమవుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. స్సెంటివ్ రూపంలో పాడి రైతులకు ఇప్పటి వరకు రూ. 350 కోట్ల ప్రోత్సహకాలు ఇచ్చామని కేటీఆర్ తెలిపారు. మిగతా బాకీ కూడా త్వరలోనే ఇస్తాం. ఆందోళన అవసరం లేదు. ఇందులో రైతులు కూడా ఉన్నారు. ఇప్పటికే రుణమాఫీ కోసం రూ. 21 వేల కోట్లు ఇచ్చాం. రైతుబంధు కింద రూ. 73 వేల కోట్లు ఇచ్చాం. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్ కోసం ఏడాదికి రూ. 10 వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం. రూ. 1500 కోట్లు ఖర్చు పెడుతూ రైతుబీమా ఇస్తున్నాం. పాల రైతులకు ఇన్సెంటివ్ ఇస్తున్నాం. ఇలా రైతులకు అన్ని విధాలా అండగా ఉంటున్నాం అని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

# వయో వృద్దులకు ఇంటినుంచే ఓటు వేసే ఛాన్స్

హైదరాబాద్,అక్టోబర్5 తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా 80 ఏండ్లు దాటిన వారు ఇంటి నుంచే ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించారు. తెలంగాణలో ఏకపక్షంగా ఓట్లు తొలగించామనడం సరికాదన్నారు. 2022-23లో 22 లక్షల ఓట్లు తొలగించామన్న ఆయన...డెత్ సర్టిఫికెట్లు ఉన్న వాటినే ఓటర్ జాబితా నుంచి తొలగించా మన్నారు. అప్లికేషన్ వచ్చిన తర్వాతే ఓటర్లను జాబితా నుంచి పేర్లు తొలగించామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఓటింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాను ఎంతో పారదర్శకంగా రూపొందించినట్లు వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాలపై సమీక్ష కోసం రాష్ట్రానికి వచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం పర్యటన గురువారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఇతర కమిషనర్లతో కలిసి హైదరాబాద్‌లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణలో స్త్రీ, పురుష ఓటర్లు దాదాపు సమానంగా ఉండటం శుభ పరిణామం అని పేర్కొన్నారు. యువ ఓటర్ల సంఖ్య 8 లక్షలు దాటడం ప్రశంసించదగ్గ విషయమన్నారు. 2022-23 ఏడాదిలో 22 లక్షలకు పైగా ఓట్లను పరిశీలించి తొలగించినట్లు తెలిపారు. ఏకపక్షంగా ఓట్లను తొలగించలేదని స్పష్టం చేశారు. ఫామ్ అందిన తర్వాతే ఓట్లను తొలగించినట్లు పేర్కొన్నారు. జులై తర్వాత దరఖాస్తు చేసుకున్న 2.21 లక్షల యువతకు ఓటు హక్కు కల్పించామన్నారు. 66 నియోజకవర్గాల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు.

18 నుంచి 19 ఏండ్ల యువ మహిళా ఓటర్లు 3.45 లక్షలు ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం పోలింగ్ స్టేషన్లు 35,356 ఉండగా, ఒక్కో పోలింగ్ స్టేషన్లో సగటు ఓటర్ల సంఖ్య 897గా ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిం చామని ఆయన తెలిపారు. ఆయా పార్టీల సూచనలు, సలహాలను స్వీకరించామన్నారు. ఎన్నికల ఖర్చు పెంచాలని కొందరు అడిగారని చెప్పారు. ఫిర్యాదుల స్వీకరణ కోసం సీ విజిల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని రాజీవ్ కుమార్ తెలిపారు. తెలంగాణలో 3.17 మంది ఓటర్లు ఉన్నారని సీఈసీ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. ట్రాన్స్ జెండర్లు 2,557, వందేళ్లు దాటిన ఓటర్లు 7,600 మంది ఉన్నారని తెలిపారు. 8.11 లక్షల మంది యువకులు తొలిసారి ఓటు హక్కు వినియోగించుకుంటున్నట్లు స్పష్టం చేశారు. జులై తర్వాత దరఖాస్తు చేసుకున్న 2.21 లక్షల యువతకు ఓటు హక్కు కల్పించామన్నారు. 66 నియోజకవర్గాల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్న రాజీవ్ కుమార్, 18 - 19 ఏళ్ల యువ మహిళా ఓటర్లు 3.45 లక్షల మంది ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో మొత్తం పోలింగ్ స్టేషన్‌లు 35,356 ఉండగా.. ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో సగటు ఓటర్ల సంఖ్య 897గా ఉందన్నారు. ఫిర్యాదుల స్వీకరణ కోసం సీ విజిల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని రాజీవ్ కుమార్ వెల్లడించారు. తెలంగాణాలో మహిళలు, పురుష ఓటర్లు సమానంగా ఉన్నారన్నారు. 80 ఏళ్ళు దాటిన వారికి ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణలో స్త్రీ, పురుష ఓటర్లు దాదాపు సమానంగా ఉండటం శుభ పరిణామని, సమాజంలోని అన్ని వర్గాలను ఓటింగ్‌లో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు 35,356 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అభ్యర్థులు ప్రచార ఖర్చును పెంచాలని పార్టీలు కోరినట్లు రాజీవ్ కుమార్ వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశ మయ్యామని, ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావంపై కొన్ని పార్టీలు ఆందోళన వెలిబుచ్చాయని తెలిపారు.

# రైతు సంక్షేమం మాటల్లో కాదు చేతల్లో చూపాలి

(మొదటి పేజి (తరువాయి)

రైతుల ఆదాయం డబుల్ అయినా, కాకపోయినా.. తెలంగాణలో మాత్రం కేసీఆర్ నాయకత్వంలో పాడి రైతులకు గానీ, ఇతర రైతులందరికీ న్యాయం జరుగుతుంది. తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ తప్పకుండా పరిపుష్టం అవుతోంది. తప్పకుండా గ్రామాల్లో సంపద పెరుగుతుంది. ఆ పెరిగిన సంపదతో తెలంగాణ సస్యశ్యామలంగా ఉంటుందని కేటీఆర్ తెలిపారు.

ఇవాళ తెలంగాణలో ఐదు విప్లవాలు మీా కళ్ల ముందే ఆవిష్కృతమవుతున్నాయని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. తద్వారా రైతుల ఆదాయం రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. 2014లో కేవలం 68 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం ఉత్పత్తి అయ్యేది. ఇవాళ మూడున్నర కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుంది. పంజాబ్, హర్యానాను దాటిపోయి దేశానికే అన్నపూర్ణ అయింది మన తెలంగాణ. ఇది హరిత విప్లవం ద్వారా సాధించామని కేటీఆర్ పేర్కొన్నారు. ఇక రెండో విప్లవం నీలి విప్లవం.. మత్స్యశాఖ ఆధ్వర్యంలో కోట్లాది చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. మన మత్స్యకారులు కోట్లాది చేపలను పెంచుతున్నారు. దీంతో మత్స్య సంపద అపారంగా పెరిగింది. ఇన్ లాండ్ ఫిషరీస్‌లో భారతదేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని కేటీఆర్ తెలిపారు. లక్షన్నర లీటర్ల పాలు తీసుకునే విజయ డెయిరీ.. ఇప్పుడు 4 లక్షల లీటర్లకు చేరింది. ఇది 10 లక్షల లీటర్లకు కూడా చేరుకోవచ్చు. మీారు ఆదరిస్తే క్షీర విప్లవం వచ్చే అవకాశం ఉందన్నారు కేటీఆర్. గొర్రెల పంపిణీ కూడా చేపట్టాం. రూ. 11 వేల కోట్లతో యాదవ, కురుమ సోదరులకు గొర్రెలను అందిస్తున్నాం. తద్వారా మాంస ఉత్పత్తి అవుతోంది. అంటే గులాబీ విప్లవం వస్తుంది. దీంతో యాదవ, కురుమ సోదరులకు అదనపు ఆదాయం వచ్చేలా కృషి చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు. ఇచ చివరిది.. ఎల్లో విప్లవం. అదే ఆయిల్ పామ్ రెవల్యూషన్.. 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహిస్తున్నాం. రైతు ఆదాయం డబుల్ కావాలంటే ఈ ఐదు విప్లవాలు కలిసికట్టుగా నడిస్తే గ్రామీణ ప్రాంతాల్లో రైతు ఆదాయం రెట్టింపు అవుతుంది. ఈ ఐదు రకాల విప్లవాలు తెలంగాణలో మన కళ్ల ముందు సాక్షాత్కారం అవుతున్నాయి. అందుకే తెలంగాణ గ్రామాల్లో సంపద పెరిగిందని మంత్రి కేటీఆర్ వివరించారు.

# విశాఖ ఉక్కును కేంద్రం అమ్మకానికి పెట్టింది

న్యూఢిల్లీ,అక్టోబర్5: విశాఖ ఉక్కు అప్పులను నష్టాలుగా చూపించి కేంద్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం అన్యాయం అంటూ సీతారాం ఏచూరి మండిపడ్డారు. వ్యవస్థను మొత్తం పెట్టుబడిదారుల చేతుల్లోకి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెడుతోంది అని ఆయన విమర్శలు గుప్పించారు. రైతు ఉద్యమం తరహాలో విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకాలపై వెనక్కి తగ్గడం ఖాయం.. స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోవాలంటే మోడీని అధికారానికి దూరం చేయాలిసిందే.. నిరుద్యోగం, నిత్యావసరాల ధరలు పెరుగుతూ ఉంటే కేంద్రం మాత్రం తప్పుడు ప్రచారాలు చేసుకుంటోంది అని సీతారం ఏచూరి అన్నారు. ప్రచారాలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న మోడీ.. రైతుల రుణమాఫీకి మాత్రం ముందుకు రాడు అని సీతారం ఏచూరి అన్నారు. 2024లో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం కాపాడుకోవడానికి యుద్ధం చేయాల్సిన సమయం ఆసన్నమైంది.. ఇండియా కూటమి తరపున విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ బాధ్యతను మార్కిస్ట్ పార్టీ తీసుకుంటుంది అని ఆయన పేర్కొన్నారు. 28 భాగస్వామ్య పార్టీల మద్దతు కూడ గట్టి విశాఖ ఉక్కుకు పూర్వ వైభవం కోసం కృషి జరుగుతుంది.. రైతాంగం ఉద్యమం తరహాలో ఉక్కుపోరాటం నిరంతరాయంగా, దృఢంగా కొనసాగాలి.. ఇండియా కూటమి తరపున విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటంలో కీలకంగా వ్యవహరిస్తోంది.. విశాఖ ఉక్కు-మన హక్కు నినాదంతో పోరాటం కొనసాగించాలి అని సీతారం ఏచూరి చెప్పుకొచ్చారు.

# విద్యారంగానికి కెసిఆర్ పెద్దపీట

**- కార్పోరేట్‌కు దీటుగా రెసిడెని÷-షియల్ విద్య**
**-శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



నల్లగొండ,అక్టోబర్5: దేశంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన రెసిడెన్షియల్ స్కూల్స్‌ని ముఖ్యమంత్రి కేసీఆర్ కార్పొరేట్ స్కూల్స్‌కి దీటుగా తయారు చేశారని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మిర్యాలగూడ పట్టణం శ్రీనివాస నగర్ లోని బీసీ రెసిడెన్షియల్ స్కూల్‌లో జరిగిన స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.గతంలో 228 ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలను 1001కి పెంచి, విద్యార్థులకు ఉన్నతమైన విద్యని అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది. గతంలో ఈ పాఠశాలకు ఎంపీగా స్పోర్ట్స్ మీట్‌కి వచ్చాను. నేడు శాసన మండలి చైర్మన్ హోదాలో మళ్లీ వచ్చాను. చాలా సంతోషంగా ఉందన్నారు. క్రీడలు అనేవి విద్యార్థులకు చాలా అవసరం. ఆటలు శారీరక దృఢత్వాన్ని,మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి.ఆటలో అయినా, జీవితంలో అయిన గెలుపు ఓటములు చాలా సహజం అన్నారు. గెలవాలి అనే దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తే ఖచ్చితంగా విజయాన్ని సాధిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి రెసిడెన్షియల్ పాఠశాలలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. ఉన్నతమైన విద్యను అందిస్తూ విద్యార్థులకు గొప్ప భవిష్యత్ ను రెసిడెన్షియల్ పాఠశాలలు అందిస్తున్నాయని పేర్కొన్నారు.

# జిల్లాలో ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభం చేసిన జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జనవాహిని న్యూస్ ప్రతనిధి :- కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేద్రంలోని ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల కొరకు ప్రభుత్వం చేపట్టిన ముఖ్యమంత్రి అల్పాహార పథకం ద్వారా విద్యార్థులకు సకాలంలో అల్పాహారం అందించి పాఠశాలలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ చైర్మన్ కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ శాసనసభ్యులు ఆత్రం సక్కుతో కలిసి ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులందరికీ ఈ అల్పాహార పథకాన్ని అందించడం జరుగుతుందని, తద్వారా పోషకాహార లోపాన్ని నియంత్రించడంతో పాటు తరగతి గదిలో విద్యార్థులు పాఠ్యాంశాలపై ఏకాగ్రత పెంపొందించవచ్చని అన్నారు. పాఠశాలలలో విద్యార్థుల హాజరు పెరగడంతో పాటు డ్రాప్స్ తగ్గుతారని అన్నారు. అల్పాహారంతో విద్యార్థుల ఆరోగ్యం పెంపొందుతుందని, ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం అల్పాహారాన్ని విద్యార్థులు గ్రహించి విద్యా నైపుణ్యాలతో ఉత్తీర్ణత శాతం పెరుగుదలకు తోడ్పడుతుందని అన్నారు. సిర్పూర్ నియోజకవర్గంలో కాగజ్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-పెట్రోల్ పంప్ నందు జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్ నగర్ మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణ లతో కలిసి పథకాన్ని ప్రారంభించి విద్యార్థులకు అల్పాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా విద్యాధికారి పి. అశోక్, జడ్పిటిసి అరిగెల నాగేశ్వరరావు, ఎంపీపీ మల్లికార్జున్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలీబిన్ అహ్మద్, ప్రభుత్వ పరీక్షల సహాయ అధికారి మర్యాల ఉదయబాబు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శశికళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్రీన్ సుల్తానా ఆశయం నెరవేరేనా..!!

## నాగరాజు హంతకులకు యావజ్జీవ కారగారా శిక్ష







వికారాబాద్ జిల్లా అక్టోబర్ 6 జనవాహిని ప్రతినిధి :- పరువు హత్య కేసులో ప్రధాన నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష పడినట్లు తెలుస్తోంది. 2022 ఏప్రిల్ మాసంలో సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ పరువు హత్య జరిగింది. రంగారెడ్డి జిల్లా ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి వీరికి శిక్ష విధించినట్లు తెలుస్తుంది సమగ్ర సమాచారం ఇంకా అందవలసి ఉంది . వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలానికి చెందిన నాగరాజ్ అదే మండలం గణపూరు గ్రామానికి చెందిన అశ్రీన్ సుల్తానా ఇరువురు ప్రేమించుకుని కులాంతర వివాహము చేసుకున్నారు ఇది జీర్ణించుకోలేని ఆమె అన్న మొబిన్ తన సమీప బంధువు తో కలిసి సరూర్ నగర్ ఏరియాలో దారుణ హత్యకు పాల్పడ్డారు జనం చూస్తుండగానే మోటార్ సైకిల్ పై వెళుతున్న నాగరాజ్ అశ్రీన్ సుల్తానా దంపతులపై తల్వాలతో దాడి చేసి నాగరాజును దారుణంగా హత్య చేశారు ఇదే హత్య కేసులో ప్రత్యేక కోర్టు నిందితులకు శిక్ష వేసినట్లు తెలుస్తోంది ఈ సంఘటన అప్పట్లో జాతీయస్థాయిలో తీవ్ర సంచలనం సృష్టించింది ఈ విషయమై ప్రతిపక్షాలు కుల సంఘాలు మహిళ సంఘాలు మహిళా జేఏసీ ఆందోళనలు చేపట్టడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర దర్యాప్తుకు ఆదేశించింది. జాతీయ మానవ హక్కుల కమిషన్ రంగంలోకి దిగింది జాతీయ మానవ హక్కుల కమిషన్ మర్పల్లి మండలానికి వచ్చి విచారణ జరిపి తక్షణ చర్యలకు ఆదేశించింది ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి నాగరాజు హత్య కేసును విచారణ జరపాలని బాధితురాలు అశ్రీన్ సుల్తానా కు ఎక్స్గ్రేషియా తో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది ఈ మేరకు నాగరాజ్ హత్య కేసు విచారణ కోసం రంగారెడ్డి జిల్లాలో ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి కేసు విచారణ జరిపినట్లు తెలుస్తుంది దీంతో కాలయాపన కాకుండా 18 నెలల వ్యవధిలోనే నాగరాజు హత్య నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష పడినట్లు తెలుస్తుంది అయితే ఈ తీర్పుతో అశ్రీన్ సుల్తానా ఆశయం నెరవేరిందా... అంటే నెరవేరలేదని చెప్పవచ్చు. నాగరాజు హత్యానంతరం అశ్రీన్ సుల్తానా తీవ్ర మానసిక క్షోభ గురి అయింది ఆమెకు సానుభూతి తెలియజేసి పరామర్శించడానికి వచ్చిన ప్రతి వ్యక్తిని తనకు ఆయుధం ఇస్తే తన భర్త నాగరాజును హత్య చేసిన తన అన్న మోబిన్ హత్య చేసి ప్రతీకారం తీర్చుకుంటానని అప్పుడే తనకు న్యాయం జరిగినట్లు అని ఆవేదన వ్యక్తం చేసింది లేదా ప్రభుత్వమే ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి నిందితులకు తక్షణమే ఉరిశిక్ష విధించాలని తాను చూడాలని పదేపదే వేడుకుంది తక్షణమే శిక్ష అమలు చేయాలని పట్టుబట్టి ఆందోళనకు దిగింది ఒకింత ఆమెను పరామర్శించడానికి వచ్చిన జాతీయ మానవ హక్కుల కమిషన్ నుంచి కిందిస్థాయి అధికారుల వరకు జవాబు చెప్పలేని పరిస్థితి నెలకొంది ప్రత్యక్ష సాక్షిని తానేనని.. అధికారుల ముందు న్యాయమూర్తి ముందు సాక్షం ఇస్తానని తక్షణమే ఉరిశిక్ష వేయాలని ఇక విచారణ అవసరం లేదని అప్పట్లో ఆందోళన చేసిన విషయం పాఠకులకు విధితమే... 18 నెలల కోర్టు విచారణ అనంతరం ఇప్పుడు కోర్టు తీర్పు వచ్చినట్లు తెలుస్తుంది అయితే కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించినట్లు వార్తలందుతున్నందున బాధితురాలు అశ్రిన్ సుల్తానా ఆశయం నెరవేరలేదని విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

# మెరుగైన పాలనే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం..ఎమ్మెల్యే ఆత్రం సక్కు

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జనవాహిని న్యూస్ ప్రతనిధి :- కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో నూతన గ్రామపంచాయతీ భవనము ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ,జడ్పీ చైర్ పర్సన్ కోవ లక్ష్మీ
దేశంలోని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందు పోతుందని,సంక్షేమ పథకాల్లో మెరుగైన స్థానంలో బీఆర్ఎస్ ముందు ఉందని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో 20లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ,జడ్పీ చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యతనిసు _ందని,మౌళిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తూ పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముండే విమల బాయి,జడ్పీటీసీ ఢ%బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ అజాయ్ కుమార్,సింగల్ విండో చైర్మన్ పెంటు,స్థానిక సర్పంచ్ బండే తుకారం,ఉప సర్పంచ్ పవన్ సాయి,మండలం సర్పంచ్లు, ఎంపీటీసీలు,అధికారులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ల దళితబంధు



కామారెడ్డి అక్టోబరు 06 (జనవాహిణి :- కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలో దళిత బంధు 300 మంది దళితులు ఉండగా కేవలం పది మంది దళితులకు మాత్రమే దళిత బంధు ఇవ్వడం అనేది అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీలో ఉన్న పదిమంది దళితులకు మాత్రమే ఈ దళిత బంధు ఇచ్చారంటూ గ్రామంలోని దళితులందరూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ శుక్రవారం రోజు కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరుగుతుందని. దళితులకు న్యాయం జరగకుంటే రాబోయే రోజులలో కలెక్టరేట్ ను ముట్టడిస్తాము అని అక్కడ కూడా న్యాయం జరగకుంటే దళితులు రాబోయే ఎన్నికల్లో ఓటు తో బుద్ధి చేపుతామని ఈ సందర్భంగా దళితులు నిరసన తెలియజేశారు.

# డెంగ్యూ వ్యాధిగ్రస్తునికి సకాలంలో ప్లేట్ లేట్స్ ను అందించిన రమేష్...

**- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు...**



కామారెడ్డి అక్టోబరు 06 జనవాహిణి :- కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో సందీప్ (28) డెంగ్యూ వ్యాధితో ప్లేట్ లెట్స్ సంఖ్య పదివేలకు పడిపోవడంతో అత్యవసరంగా అత్యవసరంగా ఏ పాజిటివ్ ప్లేట్ లెట్స్ అవసరం కావడంతో లింగంపేట్ మండలం జల్దిపల్లి గ్రామానికి చెందిన రమేష్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి కేబిఎస్ రక్తనిధి కేంద్రంలో సకాలంలో ప్లేట్ లెట్స్ లను అందజేసి ప్రాణాలను కాపాడడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా డెంగ్యూ వ్యాధితో వివిధ వైద్యశాలల్లో చికిత్స పొందుతున్నారని వారికి ప్లేట్ లేట్స్ అవసరం ఉన్నందున మానవతా దృక్పథంతో స్పందించి అందజేయడానికి ముందుకు రావాలన్నారు. సకాలంలో స్పందించిన రమేష్ కు ఐవిఎఫ్ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు జితేష్ వి పాటిల్ తరపున అభినందనలు తెలియజేశారు. రక్తదానం మరియు ప్లేట్ లేట్స్ దానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్ కి తెలియజేయాలన్నారు.

# సమస్యలు పరిష్కరించకుంటే వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తాం

**– సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్**



కామారెడ్డి అక్టోబరు 06 జనవాహిణి :- కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ
తమ సమస్యలు కలెక్టర్ కి చెపుతామని విన్నవించుకుందామని వస్తున్న ఆశ వర్కర్లను ముందుగానే బారికేట్లు పెట్టి ఆపడం కరెక్ట్ కాదన్నారు ఆశ వర్కర్లు గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తమకేమీ పట్టనట్టు వ్యవహరించడంసిగ్గుచేటు అన్నారు కరోనా సమయంలో లక్షల జీతాలు ఉన్న డాక్టర్లతోని సమానంగా పారితోషికం మాత్రమే తీసుకొని ప్రజలకు సేవలు అందించిన ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకపోతే వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు అధికారం రాకముందు కేటీఆర్ హరీష్ రావు సమ్మెలు ధర్నాలు రాస్తా రోకోలు చేసి అధికారంలోకి వచ్చారని ఇప్పుడు నేను చేస్తున్న వారిని హేళన చేసినట్టు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు మిమ్మల్ని హేళన చేసి నవ్వుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అన్నారు ప్రభుత్వం వెంటనే పిక్స్డ్ వేతనంతో పాటు పిఎఫ్ ఎస్ఐ సౌకర్యాలు వారి డిమాండ్లను పరిష్కరించాలన్నారు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రవీందర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించేంత వరకు ఉద్యమాలు కొనసాగుతాయని తెలియజేశారు అనంతరం వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రవీందర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నర్సింలు ఆశ వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు ఇందిరా జిల్లా కార్యదర్శి రాజశ్రీ జిల్లా మండల నాయకులు మమత పద్మ పల్లవి భాగ్య లావణ్య చంద్రిక సుధారాణి గంగమని కృష్ణవేణి విజయ శాంతా భాగ్యలక్ష్మి శోభ తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ బీ అర్ ఎస్ కు రాజీనామా



ఉమ్మడి అదిలాబాద్ జిల్లా జనవాహిని న్యూస్ బ్యూరో :- నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ ప్రకటించారు. భారాసలో మహిళలకు గౌరవం లేదని, అందుకే పార్టీని వీడుతున్నట్లు వెల్లడించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా పోటీ చేస్తానన్న ఆమె.. ఏ పార్టీ నుంచి బరిలోకి దిగుతానన్న విషయాన్ని త్వరలోనే ప్రకటిస్తానన్నారు. ఆమె భర్త శ్యామ్ నాయక్ ఇటీవల కాంగ్రెస్ చేరారు. ఈ నేపథ్యంలో ఆమె కూడా కాంగ్రెస్లో చేరుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల భారాస అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల మొదటి జాబితాలో రేఖా నాయక్ పేరు లేకపోవడంతో ఆమె అసంతృప్తికి గురైన సంగతి తెలిసిందే. అప్పుడే పార్టీ మారాలని నిర్ణయించుకున్నారు. ఖానాపూర్ అభ్యర్థిగా జాన్సన్ నాయక్ ను బరిలోకి దింపాలని భారాస నిర్ణయించింది.

# విద్యా" హబ్ "గా తెలంగాణ

## కెసిఆర్ ది పేదల పక్షం...











- ప్రతి పథకం పేదలకు అంకితం
- జిల్లాలో 92 వేయిల మంది విద్యార్థులకు సీఎం అల్పాహారం
- మన ఊరు మనబడి పథకంతో స్వరూపం మారిపోయిన పాఠశాలలు
- రాష్ట్ర సమాచార పౌర సంబంధాల భూగర్భ వనరుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 6 జనవాహిని న్యూస్):కెసిఆర్ ది పేదల పక్షం... ప్రతి పథకం పేదలకు అంకితం.... ఎవరు ఎన్ని మాట్లాడినా వచ్చే ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే వస్తుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు మరియు గనుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి అన్నారు.

వికారాబాద్ లోని
శివారెడ్డిపేట జిల్లా పరిషత్
ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు గనుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి అన్నారు శుక్రవారం

జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్,
మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బైండ్ల విజయకుమార్, ఎంపీపీ చంద్రకళ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా
రాష్ట్రంలో 27,147 పాఠశాలల్లో సీఎం అల్పాహార పథకం అమలు జరుగుతుండగా,
23 లక్షల మంది విద్యార్థులకు అల్పాహార పథకం తో మేలవుతుందని చెప్పారు.వికారాబాద్ జిల్లాలో 1051 పాఠశాలలోని 92000 మంది విద్యార్థులకు సీఎం అల్పాహారం అందనుందన్నారు.
మన ఊరు మనబడి పథకంతో పాఠశాలల స్వరూపం మారిపోయి విద్యా హబ్బుగా తెలంగాణ అవతరిస్తుందని మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి వెల్లడించారు.ఈరోజు వికారాబాద్ జిల్లాలో 4 పాఠశాలల్లో 602 మంది విద్యార్థులకు అల్పాహార పథకం ప్రారంభం.గతంలో పాలకుల నిర్లక్ష్యానికి గురైన విద్యా వ్యవస్థను సీఎం కేసీఆర్ ప్రక్షాళన చేస్తున్నారు.
మన ఊరు మనబడి కార్యక్రమంలో వికారాబాద్ జిల్లాలోని 371 పాఠశాలలను 109 కోట్లతో ఆధునికరిస్తున్నాం.
మధ్యాహ్న భోజన పథకం గతంలో 9 తరగతి వరకు ఉండేది. ఇప్పటినుండి 9,10 తరగతుల విద్యార్థులకు కూడా సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్న భోజన పథకం అందిస్తున్నామని మంత్రి పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి బిసి బంధు ఇవ్వాలి

## గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎన్నుకోవాలి -సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే స్వామి



కరీంనగర్ జిల్లా జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు :- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అర్హులైన లబ్ధిదారుల ను ఎంపిక చేయటంలో తెలంగాణ ప్రభుత్వం పారదర్శకత్వం వహించటం లేదని టిఆర్ఎస్ పార్టీ వారి కనుసన్నలలో మిగిలే వారికే గృహలక్ష్మి బిసి బంధు ప్రకటించారని సిపిఐ ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గృహ లక్ష్మి బిసి బంద్ అక్రమాలను నిరసిస్తూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు భారీ ఎత్తున నిరాహార దీక్షలో పాల్గొన్నారు ఈ సందర్భంగా అందే స్వామి నాగెల్లి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ పరిపాలన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు తప్ప పేద నిరుపేద మధ్యతరగతి ప్రజలకు న్యాయం జరగటం లేదని ఆవేదన చెందారు గృహలక్ష్మి పథకం ఎంపికలో గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులను ఎన్నుకోవాలని అలాగే బీసీ బందు కూడా ఇదే తరహాలో ఎన్నుకొని అర్హులైన వారిని గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వానికి చిత్తశుద్ధి గనుక ఉంటే తక్షణమే నిరుపేదల అసలు సిసలైన లబ్ధిదారులను ఎన్నిక చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ ఎంపికలో రాజకీయ దురుద్దేశం ఉండకూడదని సూచించారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గృహలక్ష్మి బీసీ బందును సవరణ చేసి ప్రతి కుటుంబంలోని అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు భారీ ఎత్తున చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు నిరాహార దీక్షలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ముద్ర కోల రాజయ్య చాడ శ్రీధర్ రెడ్డి మాజీ మండలాధ్యక్షులు ఎలగందుల రాజయ్య తెరాల సత్యనారాయణ మహిళా సమైక్య నాయకురాలు గూడెం లక్ష్మి మండల సహాయ కార్యదర్శి అందే చిన్న స్వామి వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మదానం




ఉమ్మడి అదిలాబాద్ జిల్లా జనవాహిని న్యూస్ బ్యూరో :- ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో గత 83 రోజులుగా బోథ్ లో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఆశిస్తూ నిరసన కార్యక్రమాలను చేపడుతూనే ఉన్నాం కానీ ప్రభుత్వానికి గాని స్థానిక ప్రజా ప్రతినిధులు గాని నిమ్మకు నీరెత్తినట్టు వ్యవరించడం, సిగ్గుచేటుగా ఉందని అసలు మన ప్రాంతం తెలంగాణలో ఉందా లేదా మహారాష్ట్రలో ఉందా అని ప్రజలందరూ అయోమయ స్థితిలో ఉన్నారు.ఆశించకుండా ఉద్యమం చేయకుండా మంచిర్యాల జిల్లా చెన్నూరు ప్రాంతాన్ని రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేశారు కానీ గత 83 రోజులుగా ప్రజలందరూ ఏకమై ప్రజల ఆకాంక్షతో రెవెన్యూ డివిజన్ కావాలని ఉద్యమిస్తూ నిరసన కార్యక్రమాలు చేపడుతూ ప్రభుత్వానికి మొరపెట్టుకున్న ప్రభుత్వానికి ప్రజల గోడును వినిపించుకోకుండా ఈ ప్రాంత ప్రజల పట్ల కనీసమైన బాధ్యత లేకుండా పినతల్లి ప్రేమను చూపిస్తుంది ప్రాంత ప్రజల మందరం ఏకమై ప్రభుత్వానికి గద్దదించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ రాబోయే ఎన్నికల్లో దాదాపు 200 నామినేషన్లు వేసి కనీస డిపాజిట్ రాకుండా చేస్తామని హెచ్చరిస్తూ ఇప్పటికైనా మేలుకొని ప్రజలు ఆకాంక్షిస్తున్న రెవెన్యూ డివిజన్ ను ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ఎంత అణచివేస్తే అంత పైకి లేస్తామని ప్రజా ప్రతినిధులకు హెచ్చరిస్తున్నాం.

# బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన చిగురుమామిడి ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి.



కరీంనగర్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు :- హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యి బతుకమ్మ చీరలు పంపిణీ చేశారుఈ సందర్బంగా ఎంపీపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళలుఎంతో ఉత్సాహవంతంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు ఆడ బిడ్డలందరు కొత్త చీరలు ధరించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది అని అన్నారు.2017 నుంచి 2022 వరకు 5.81 కోట్ల చీరలను తెలంగాణ ఆడబిడ్డలకు అందించారని అన్నారు.ఈ ఏడాది రూ.354 కోట్ల వ్యయంతో చేనేత సంఘాల ఆధ్వర్యంలో 1.02 కోట్ల చీరలను ప్రభుత్వం సిద్ధం చేసిందని. దాదాపు 250 డిజైన్లలో ఆకర్షణీయంగా చీరలను ప్రభుత్వం తయారు చేయించిందని ఆమె అన్నారు.నేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యం తో సిరిసిల్ల, పోచంపల్లి, గద్వాల తదితర ప్రాంతాల్లోని నేతన్నలతో వీటిని తయారు చేయిస్తున్నారు అని అన్నారు.విశ్వవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ వేడుకలు ప్రతీకగా నిలిచాయని అన్నారు.ఈ పంపిణీ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్,ఎంపిడివో నర్సయ్య,స్థానిక సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్,వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి,రైతు బంధు సమితి మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య , సర్పంచులు బోయిని శ్రీనివాస్,ముప్పిడి వెంకటనర్సింహా రెడ్డి, సన్నీళ్ల వెంకటేశం అధికారులు మహిళలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన శ్రీమతి కుష్బూ జిలా అదనపు కలెక్టర్ మరియు శ్రీ తుల శ్రీనివాస్ ఎంపీపీ బోథ్



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జనవాహిని న్యూస్ బ్యూరో :- ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని బాలిక ల ఉన్నత పాఠశాల లో చిరుధాన్యాలతో అల్పాహార కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సందర్భంలో శ్రీమతి కుష్బూ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ తుల శ్రీనివాస్ ఎంపీపీ బోథ్ ప్రారంభించడం జరిగింది. మారుమూల గ్రామాల విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉండడానికి ఉదయము పోషకాలతో కూడిన ఆహారము తీసుకొనుట వలన దృఢంగా ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ , ఎంపీడీవో, ఎంపీ ఓ శ్రీధర్ రెడ్డి సర్పంచ్ సంగం అధ్యక్షుడు, సురేందర్ యాదవ్, పోశెట్టి ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# పత్తి పంట కొనుగోలు కోసం ఏర్పాట్లు చేయండి

## 2.88 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందని అంచనా

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**



వికారాబాద్ జిల్లా అక్టోబర్ 6 జనవాహిని ప్రతినిధి :- రైతులకు ఇబ్బంది కలగకుండా వారు పండించిన పత్తి పంటను కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పత్తి కొనుగోలుపై సంబంధిత అధికారులు, ట్రేడర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 2.88 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని, రాష్ట్రంలోనే వికారాబాద్ జిల్లా పత్తి ఉత్పత్తిలో 5వ స్థానంలో నిలిచిందని అన్నారు. 2023-24 సీజన్ పత్తి కొనుగోళ్ల ప్రారంభం కానున్న దృష్ట్యా జిన్నింగ్ మిల్లుల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. పత్తి కొనుగోళ్ళకు రైతుల ఆధార్ ప్రమాణికమని, రైతులందరు తమ బ్యాంకు అకౌంట్ ఖాతాలను ఆధార్ తో అనుసంధానం చేసుకునే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి పత్తి మిల్లు వద్ద ముందస్తుగా తూకం యంత్రాల పనితీరును పరిశీలించుకోవాలని తూనికలు కొలతల శాఖ అధికారులను ఆదేశించారు

అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ఫైర్ డిపార్ట్మెంట్ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పోలీసు, రవాణా అధికారులు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జిన్నింగ్ మిల్లుల వద్ద ఏర్పాట్లు చేసుకోవాలని, అలాగే పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో రైతుల కోసం పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్,

అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సారంగపని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, విద్యుత్, రవాణా, పోలీస్, వ్యవసాయ, ఇతర అధికారులు, ట్రేడర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చోడ లో ఆశా కార్యకర్తల రాస్తారోకో





ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జనవాహిని న్యూస్ బ్యూరో :- ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో... స్థానిక అంబేద్కర్ చౌక్ చౌరస్తా వద్ద సిఐటియు అనుబంధ ఆశా కార్యకర్తల సంఘం ఇచ్చోడ మండల అధ్యక్షురాలు కొత్తూరు లక్ష్మి, ఉపాధ్యక్షురాలు కే లలిత ఆధ్వర్యంలో... 12వ రోజు కొనసాగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా.. ఈరోజు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. తమ న్యాయమైన ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, తమకు ఫిక్స్ వేతనం 18000 చెల్లించాలని, ఆరోగ్య బీమా కల్పించాలని, వివిధ సర్వేల పెండింగ్ బిల్లులు, కరోనా బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంగమణి, అనుబాయి అన్నపూర్ణ, మంగు భాయి సునీత గిరిజ సురేఖ గంగుబాయి, లావణ్య రమాదేవి,అనసూయ,భీం బాయి,సరోజ, సుమారుగా 30 మంది ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# నల్లాల ఓదెలు అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు !!



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జనవాహిని న్యూస్ బ్యూరో :- మంచిర్యాల జిల్లా కుందారం గ్రామం జైపూర్ మండలంలో నల్లాల ఓదెలు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా నల్లాల ఓదెలు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ఋణం తీర్చుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క తెలంగాణ బిడ్డల మీద ఉంది అని ప్రజలకు తెలియజేస్తూ ,కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది , ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం నరేశ్ , దొంతాల సత్యనారాయణ , ముదం రమేశ్ , పిట్టల మల్లయ్య , లక్ష్మి నారాయణ , పిడుగు వెంకన్న మరియు నాయకులు పాల్గొన్నారు.

# చిగురు మామిడి ఎస్సైగా బి రాజేష్ ...



కరీంనగర్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు :- చిగురుమామిడి మండలం నూతన ఎస్సైగా బి రాజేష్ శుక్రవారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు కరీంనగర్ పోలీస్ కమిషనర్ సుబ్బా రా యుడు ఆదేశాల మేర కు ఇక్కడ పనిచేస్తున్న సామల రాజేష్ జమ్మికుంటకు బదిలీ కాగా అక్కడ విధులు నిర్వహిస్తున్న బి రాజేష్ ను చిగురుమామిడి పోలీస్ స్టేషన్కు బదిలీ చేయడం జరిగింది జమ్మికుంట స్టేషన్ నుండి చిగురుమామిడి స్టేషన్ లో విధులు చేపట్టిన బి రాజేష్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మండలంలో ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను కొనసాగించాలని అన్నారు కేవలం ఆరు నెలల పాటు విధులు నిర్వహించి బదిలీ అయిన ఎస్ఐ రాజేష్ ఏలాంటి అవాంఛనీయ సంఘటన లు

జరగకుండా ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం తో పాటు మండలంలో ప్రజల కు అతి తక్కువ కాలంలోనే ప్రజల మన్ననాలు పొందడం విశేషం చిగురుమామిడి పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజేష్ అతి తక్కువ కాలం పనిచేసే బదిలీ కావడం కోస మెరుపు.

# అనుక్షణం భద్రతతో పని చేయాలి

– జీ ఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్




పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- గనిలో విధులు నిర్వహిస్తున్నప్పుడు అనుక్షణం భద్రతతో పనిచేయాలని రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. సాంబయ్య అన్నారు. శుక్రవారం ఆయన ఏపీఏ జిఎం శ్రీ కె. వెంకటేశ్వర్లు తో కలిసి అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించి, రక్షణ పై తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. పని స్థలాల వద్ద ఉద్యోగులతో మాట్లాడి, రక్షణ పై తీసుకుంటున్న జాగ్రత్త చర్యల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సేఫ్టీ జిఎం మాట్లాడుతూ పని స్థలాలలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, భద్రతతో కూడిన విధులు నిర్వహించాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి కే. నాగేశ్వరరావు, సూపరిండెంట్ ఆఫ్ మైన్స్ కె. జనార్ధన్, పిట్ ఇంజనీర్ వి.జె. వెంకటేష్ లతోపాటు ఇతర అధికారులు ఉన్నారు.

# సకల జనులకు సంపూర్ణ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం..

వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్











వికారాబాద్ జిల్లా ప్రతినిధి( అక్టోబర్ 6 జనవాహిని న్యూస్): ఈరోజు వికారాబాద్ జిల్లా, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కోట్ పల్లిమండలంపరిధిలోని కరీంపూర గ్రామంలో పలు అభివృద్ధికార్యక్రమాల్లోపాల్గొన్నారు. మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన 47కళ్యాణలక్ష్మి / షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కరీంపూర్, ఎన్కెపల్లి, బార్వాద్, కొత్తపల్లి గ్రామాలలో 550మందిలబ్ధిదారులకు ఇళ్ల పట్టాల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. మండలపరిధిలోనిమైనారిటీల అభ్యున్నతికి ప్రాధాన్యతను ఇస్తూ... 32 లక్షల అభివృద్ధి పనుల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. మహిళా బతుకమ్మ చీరలు పంపిణీ చేసి, యువతకు స్పోర్ట్స్ కిట్స్నుఅందజేశారు. కరీంపూర్ గ్రామంలో 45 లక్షల సీసీ రోడ్లకు మరియు 20 లక్షల నిధులతోనూతన గ్రామపంచాయతీ బిల్డింగ్ నిర్మాణ పనులకుశంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలోప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు. స్వపరిపాలనతో వర్ధిల్లుతున్న గ్రామ స్వరాజ్యం... అని చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు వికారాబాద్ జిల్లా, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మోమిన్ పేట మండలం పరిధిలోని చీమలదరి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి కేంద్రం మరియుగ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించి, లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల ప్రొసీడింగ్ కాపీలనుఅందజేశారు. 20.00 లక్షల నిధులతో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకుశంకుస్థాపన మరియు 20.00 లక్షల నిధులతో పశువైద్యశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చీమలదరి గ్రామంలో 180.00 లక్షల సీసీ రోడ్ల ప్రారంభోత్సవం మరియు 25.00 లక్షల నిధులతో గడ్డం రంజిత్రెడ్డిఉద్యానవనంనుప్రారంభించారు అన్ని రంగాల్లో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న చీమలధరి గ్రామ సర్పంచ్ నర్సింహారెడ్డి ని మరియు వార్డు సభ్యులను అభినందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,కారులు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# బైండ్ గంజాయి సేవిస్తు పట్టుబడిన ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు

– యస్.ఐ రామగిరి




పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి, రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల పన్నూరు గ్రామంలో గడ్డం సాయికుమార్, జక్కుల రాజేందర్, కంది రఘుపతి, మానుపాటి రాజేష్ మరియు ఉండంటి రాజ్ కుమార్ అను ఐదుగురు వ్యక్తులు ఈరోజు గంజాయి సేవిస్తూ పట్టుబడినారు. వీరందరిని తనిఖీచేయగా అందరి దగ్గర మొత్తం 100 గ్రాముల గంజాయి దొరికినది. వెంటనే వారిపై కేసు నమోదు చేయడం జరిగినది. ఎవరైనా గంజాయి అమ్మడం కానీ త్రాగడం కానీ అనే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# కమీషన్ ఇవ్వలేదని బుల్డోజర్‌తో రోడ్డు ధ్వంసం

ఉత్తరప్రదేశ్,అక్టోబర్6:ఉత్తరప్రదేశ్‌లో అధికార బీజేపీ నేతలు బరితెగించారు. కాంట్రాక్టర్ తమకు కమిషన్ ఇవ్వలేదన్న అక్కసుతో ఏకంగా బుల్డోజర్‌తో రోడ్డును ధ్వంసం చేశారు. అంతటితో ఆగకుండా నిర్మాణ సంస్థ కార్మికులపై దాడికి దిగారు. రోడ్డు నిర్మాణ కంపెనీ మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. కట్రా స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎమ్మెల్యే వీర్‌విక్రమ్ సింగ్ అనుచరుడు ఈ దౌర్జన్యానికి పాల్పడ్డాడని రమేశ్ సింగ్ ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం తాను ఎమ్మెల్యే ప్రతినిధినని రోడ్డు నిర్మాణ సంస్థ ఉద్యోగులకు పరిచయం చేసుకొన్న జగ్‌వీర్ సింగ్ రోడ్డు నిర్మిస్తున్నందుకు 5 శాతం కమిషన్ ఇవ్వాలని పలుమార్లు రోడ్డు నిర్మాణ కంపెనీనిని డిమాండ్ చేశాడు. జైతిపూర్-బుదాన్ జిల్లా మధ్య రోడ్ నిర్మాణం జరుగుతున్నది. అయితే కమిషన్ ఇవ్వలేదన్న కోపంతో ఈ నెల 2న జగ్‌వీర్ సింగ్ 15-20 మందితో కలిసి రోడ్డు నిర్మిస్తున్న కార్మికులను కర్రలతో చితకబాది బుల్డోజర్‌తో అర కిలోమీటర్ మేర రోడ్డును తవ్వేశాడు. నిందితులను అరెస్ట్ చేసేందుకు

పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఘటనపై ప్రజా పనుల శాఖ నుంచి సమగ్ర నివేదిక వచ్చిన తర్వాత చట్టపరమైన చర్యలు తీసుకొంటామని అదనపు జిల్లా మెజిస్ట్రేట్ సంజయ్ కుమార్ పాండే వెల్లడించారు. పోలీస్ బందోబస్తు మధ్య రోడ్డు నిర్మాణ పనులు మళ్లీ మొదలయ్యాయని తెలిపారు. రోడ్డు తవ్వకంపై ఘటనపై ఎమ్మెల్యే వీర్‌విక్రమ్ సింగ్ స్పందిస్తూ నిందితుడు తన ప్రతినిధి కాదని, అయితే అతడు బీజేపీ నాయకుడేనని అంగీకరించారు.

# 'దేశాన్ని నాశనం చేస్తున్నావ్

## ' కెనడా ప్రధానికి చేదు అనుభవం

ఒట్టావా: కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోకు చేదు అనుభవం ఎదురైంది. తన మద్దతుదారులను కలవడానికి వచ్చిన ట్రూడోపై ఓ వ్యక్తి ఆగ్రహం వ్యక్తం చేశాడు. కెనడాను నాశనం చేస్తున్నావంటూ ట్రూడోను ఉద్దేశించి ఆరోపించాడు.దేశంలో హౌజింగ్ సమస్య విపరీతంగా పెరిగిపోయిందని వాపోయాడు. నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ఆరోపించాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.జస్టిన్ ట్రూడో తన మద్దతుదారులను కలవడానికి వచ్చారు. ఓ చిన్నపిల్లాడికి షేక్యాండ్ ఇచ్చి మరో వ్యక్తి



వద్దకు వెళ్లాడు. ఆ వ్యక్తి షేక్యాండ్ ఇవ్వడానికి నిరాకరించడమే కాకుండా ట్రూడోపై విమర్శలు కురిపించాడు. కెనడాలో హౌజింగ్ ధరలు ఇంతలా పెరగడానికి కారణం మీరే అంటూ ట్రూడోను నిలదీశాడు. ట్రూడో కలగజేసుకుని.. ఆ సమస్య రాష్ట్ర ప్రభుత్వాలదని సమాధానమిచ్చాడు. ఇంతలో ఓ వ్యక్తి ట్రూడోను మరో సమస్యను లేవనెత్తాడు. దేశంలో కార్బన్‌కు కూడా ట్యాక్స్ విధిస్తున్నారంటూ మండిపడ్డాడు. సమాధానమిచ్చిన ట్రూడో.. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి అంటూ బదులిచ్చారు.

# విమానాల్లో కొందరి వింత ప్రవర్తన

### తోటి ప్రయాణికుల తీరుతో ఇబ్బందులు




న్యూఢిల్లీ,అక్టోబర్6:విమానాల్లో కొందరు ప్రయాణికులు అనుచితంగా ప్రవర్తిస్తూ తోటి ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ఘటనలు ఇటీవలే తరచూ చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా అలాంటి ఘటనే మరొకటి వెలుగులోకి వచ్చింది. న్యూయార్క్ నుంచి ఢిల్లీ కి వచ్చిన ఎయిర్ ఇండియా విమానంలో ఓ వ్యక్తి తోటి ప్రయాణికులు, క్యాబిన్ సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించాడు. పంజాబ్ లోని జలంధర్‌కి చెందిన అభినవ్ శర్మ గత ఆదివారం న్యూయార్క్ నుంచి ఢిల్లీకి ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణించాడు. ఈ క్రమంలో తోటి ప్రయాణికులపై దుర్భాషలాడుతూ అసభ్యకరంగా ప్రవర్తించాడు. ప్రశ్నించిన విమాన సిబ్బందితో దురుసుగా వ్యవహరించాడు. క్యాబిన్ సూపర్ వైజర్ అతన్ని హెచ్చరించగా.. ఆమెను పరుష పదజాలంత తిడుతూ హెచ్చరించాడు. ఫ్లైట్ ఢిల్లీలో ల్యాండ్ కాగానే సదరు ప్రయాణికుడిపై క్యాబిన్ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు నిందితుడిపై ఢిల్లీ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అనంతరం అతడిని అరెస్ట్ చేశారు. కాగా, విమానాల్లో తరూచూ ఇలాంటి ఘటనలు జరుగుతుండటం పట్ల పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**- మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న గ్రంథయాలనికి శంకుస్థాపన**
**-గ్రంథాలయాలను పట్టించుకోని గత పాలకులు : జగదీశ్‌రెడ్డి**



సూర్యాపేట,అక్టోబర్6 గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని, విద్యార్థుల్లో పఠనాశక్తిని పెంచేందుకు గ్రంథాలయాలు దోహదపడతాయని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి తెలిపారు. సూర్యాపేటలోఅత్యాధునిక వసతులతో మూడు కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రంథాలయ భవనానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, గ్రంథాలయ కార్యదర్శి శాస్త్రిలతో కలిసి మంత్రి జశంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పాలకుల హయాంలో శిథిలావస్థకు చేరుకున్న గ్రంథాలయాలకు పూర్వ వైభవం తీసుకొచ్చిన ఘనత ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీదే అన్నారు. గ్రంథాలయాలకు ప్రభుత్వం ఇస్తున్న నిధులు, మౌలిక వసతులు కల్పనతో వేలాది మంది విద్యార్థులు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతూ ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు. ఇటీవల కానిస్టేబుల్ పరీక్ష ఫలితాలలో 23 మంది యువతీ యువకులు సూర్యాపేట గ్రంథాలయాన్ని ఉపయోగించుకుని ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. యువతీ యువకులకు ఉపయోగపడే విధంగా అన్ని వసతులతో , అత్యాధునిక సదుపాయాలతో గ్రంథాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. సెంట్రల్ ఏసీతో పాటు డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని కూడా నూతన లైబ్రరీలో అందుబాటులోకి తేనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నూతన గ్రంథాలయానికి శంకుస్థాపన చేసిన మంత్రి జగదీష్ రెడ్డికి యువతీ యువకులు ధన్యవాదాలు తెలిపారు.

# ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, మంత్రి హరీశ్‌రావుకు రుణపడి ఉంటాం

హైదరాబాద్,అక్టోబర్6(ఆర్ఎన్ఎ): తమ గౌరవం మరింత పెంచేలా ప్రస్తుత వృత్తి పేరును ఉన్నతీకరించాలని నర్సులు ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం వివిధ హోదాల్లో పేర్లు మార్పు చేస్తూ తీసుకున్న నిర్ణయం పట్ల సీహెచ్‌సీ నర్సులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఇకనుండి స్టాఫ్ నర్స్‌ని నర్సింగ్ ఆఫీసర్‌గా, హెడ్ నర్స్‌ని సీనియర్ నర్సింగ్ ఆఫీసర్‌గా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 2ను డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్‌గా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ వన్‌ను చీఫ్ నర్సింగ్ ఆఫీసర్‌గా మార్చడం సంతోషంగా ఉందన్నారు. ఈ నిర్ణయం తీసుకోవడం సీఎం కేసీఆర్‌తో మాత్రమే సాధ్యమైందని పేర్కొన్నారు. వైద్యరంగంలో ఎన్నో మార్పులు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ వృత్తిని గుర్తించి, తమ గౌరవం పెంచేలా ప్రస్తుత వృత్తి పేరును ఉన్నతీకరించినందుకు సంతోషంగా ఫీల్ అవుతున్నామని తెలిపారు. తమ కష్టానికి తగ్గ ఫలితంగా తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావుకు తాము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని నర్సులు స్పష్టం చేశారు.

## ఏడడుగులు వేయకుంటే

# హిందూ వివాహం చెల్లదు


అలహాబాద్,అక్టోబర్6 ఏడడుగులు, ఇతర సంప్రదాయ తంతు నిర్వహించకుండా జరిగే హిందూ వివాహం చెల్లుబాటు కాబో దని అలహాబాద్ హైకోర్టు పేర్కొన్నది. తనకు విడాకులు ఇవ్వకుండా తనను వదిలేసి తన భార్య ఇంకో వివాహం చేసుకుందని ఒక వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. వధువు, వరుడు కలిసి నడిచే సప్తపది అన్నది హిందూ చట్టంలో అత్యంత ముఖ్యమైన తంతు. అ యితే ఫిర్యాదుదారు ఆరోపించినట్టుగా అలాంటిది జరిగినట్టు కన్పించడం లేదని కేసును విచారించిన జస్టిస్ సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కేసు వివరాల్లోకి వెళితే స్మృతి సింగ్‌కు సత్యం సింగ్‌తో 2017లో పెండ్లి జరిగింది. అయితే భర్త వేధింపులతో ఇల్లు విడిచి వెళ్లిన స్మృతి అత నిపై కట్నం కోసం వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసింది. విచారణ చేసిన పోలీసులు భర్త సత్యం సింగ్, అత్తమామలపై కేసు నమోదు చేశారు. అయితే తన భార్య రెండో పెండ్లి చేసుకుందని, అందుకే ఇలా కేసు పెట్టిందని భర్త పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు దర్యాప్తు జరిపి అది అబద్ధమని నిర్ధారించారు.

# ఒకే ఇంట్లో నలుగురికి కొలువులు

హైదరాబాద్,అక్టోబర్6 రాష్ట్రంలో బుధవారం విడుదలైన కానిస్టేబుల్ ఫలితాలు కొన్ని కుటుంబాల్లో ముందే దసరా పండుగను తీసుకొచ్చాయి. రెండు కుటుంబంలో నలుగురికి, మరో రెండు కుటుంబంలో ముగ్గురికి కానిస్టేబుల్ ఉద్యోగాలు దక్కాయి. కొత్తగా వివాహమైన దంపతులు, అన్నదమ్ములు సైతం పోలీస్ కొలువులు సాధించారు. సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం జమ్లాతండా గ్రామానికి చెందిన మెగావత్ నెహ్రూనాయక్ మారోనిబాయి దంపతుల కుమారులు రమేశ్, సంతోష్, కూతురు రేణుక, కోడలు మలోత్ రోజా కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. సంతోష్, రోజా ఏఆర్ కానిస్టేబుల్‌గా, రమేశ్ టీఎస్‌పీఎస్, రేణుక సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం కోకల్‌దాస్‌తండాలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బర్దావల్ రాష్ట్రాబాయి, బర్దావల్ మహిందర్, బర్దావల్ రాజేందర్, యశ్వంత్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మహబూబాబాద్ జిల్లా చింతోనిగుంపు గ్రామానికి చెందిన వంగ సోమనర్సయ్య-మల్లమ్మ ఇద్దరు కొడుకులతోపాటు కోడలు కూడా కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. మెదక్ జిల్లా నిజాంపేట మండలంలోని నందిగామకు చెందిన సంగు లక్ష్మి, దుర్గయ్య దంపతుల ముగ్గురు కుమారులు కొలువులు సాధించారు. కామారెడ్డి మద్నూర్ మండలంలోని శేఖాపూర్‌లో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అన్నదమ్ములకు ఉద్యోగాలు వరించాయి. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని కడారిగూడెం గ్రామానికి చెందిన కట్కూరి అశోక్‌రెడ్డికి ముగ్గురు కుమారులు లక్ష్మణ్‌రెడ్డి, రాంరెడ్డి, సంపత్‌రెడ్డి కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఖాదర్‌పేటకు చెందిన పెంతల రాజేందర్-కల్పన దంపతులు సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలోని జమ్లాతండా జీపీలోని తోల్యాతండాకు చెందిన ఆలుమగలు రాథోడ్ రాజు స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్‌గా, వడిత్య సక్కుబాయి ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం తిమ్మారెడ్డికి చెందిన కొత్తజంట సురేశ్, శిరీష (గురువారం వివాహమైంది) ఖాకీ కొలువులు సాధించారు. సిరికొండ మండలం రావుట్ల గ్రామానికి చెందిన భార్యభర్తలు సుమన్, సౌమ్య, మైలారం గ్రామానికి చెందిన అన్నదమ్ములు గిరిధర్, వాల్మీకి కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికయ్యారు.

# స్నేహితులకు సమస్యలు వద్దనే..

## భారత్‌కు రాలేదు: పుతిన్



సోచి: భారత్, రష్యా మధ్య విభేదాలు సృష్టించేందుకు పశ్చిమ దేశాలు ప్రయత్నిస్తున్నాయని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆరోపించారు.అయితే, దిల్లీ ప్రభుత్వం తమ పౌరుల ప్రయోజనాల కోసం స్వతంత్రంగా పనిచేస్తోందని, అందువల్ల పశ్చిమ దేశాల కుతంత్రాలు ఆ దేశంపై పనిచేయవన్నారు.సోచి నగరంలోని రష్యన్ బ్లాక్ సీ రిసార్ట్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పుతిన్ పాల్గొని కీలక ప్రసంగం చేశారు. "పశ్చిమ దేశాలు తమ గుత్తాధిపత్యాన్ని అంగీకరించని ప్రతి దేశాన్ని శత్రువుగా చూపించేందుకు ప్రయత్నిస్తున్నాయి. భారత్ సహా అన్ని దేశాలు ప్రమాదంలోనే ఉన్నాయి. కానీ, భారత ప్రభుత్వం తమ దేశ ప్రయోజనాల కోసం స్వతంత్రంగా పనిచేస్తోంది. అది స్వతంత్ర దేశం. అందువల్ల, రష్యా నుంచి దిల్లీని దూరం చేసే ప్రయత్నాలు.. అర్థం లేని చర్యలే" అని పుతిన్ పశ్చిమ దేశాలపై విమర్శలు గుప్పించారు.ఉక్రెయిన్‌లో రష్యా సైనిక చర్య నేపథ్యంలో మాస్కో నుంచి చమురు కొనుగోళ్లపై అమెరికా, ఐరోపా సమాఖ్య వంటి పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించాయి. అయినప్పటికీ భారత్.. రష్యా నుంచి చౌక ధరకు చమురు దిగుమతి చేసుకోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. దిల్లీ నిర్ణయాన్ని కొన్ని దేశాలు తప్పుబట్టాయి. ఈ పరిణామాలపైనే పుతిన్ స్పందిస్తూ పశ్చిమ దేశాలను దుయ్యబట్టారు.ఇక, భారత్ అధ్యక్షతన దిల్లీలో జరిగిన జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సమావేశంతో పాటు దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సదస్సుకు హాజరుకాకపోవడంపై పుతిన్ తాజాగా స్పందించారు. తన వల్ల ఆ సదస్సులు 'పొలిటికల్ షో'గా మారకూడదనే తాను ఆ సమావేశాలకు గైర్హాజరైనట్లు తెలిపారు. "సమావేశాల సమయంలో నా స్నేహితులకు ఎందుకు సమస్యలను సృష్టించాలి?" అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోదీపై పుతిన్ మరోసారి ప్రశంసలు జల్లు కురిపించారు. మోదీ నాయకత్వంలో భారత్ మరింత బలంగా అభివృద్ధి చెందుతోందని కొనియాడారు. రష్యా మాదిరిగానే భారతీయులు కూడా ప్రపంచవ్యాప్తంగా తమ ముద్ర వేస్తున్నారని ప్రశంసించారు.ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు పాల్పడినందుకు గానూ ఈ ఏడాది మార్చిలో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు పుతిన్‌పై అరెస్టు వారెంట్ జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో ఐసీసీ సభ్య దేశాల్లో ఆయన పర్యటిస్తే అరెస్టు చేసే అవకాశాలుంటాయి. అందుకే ఆయన రష్యా నుంచి ఏ దేశానికి వెళ్లట్లేదు.

# ఆకలి బాధలు తీర్చేందుకు బ్రేక్‌ఫాస్ట్

**విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్‌లో పౌష్టికాహారం మెండుగా ఉండాలి : ఇంద్రకరణ్‌రెడ్డి**



నిర్మల్,అక్టోబర్6 విద్యార్థుల్లో ఆకలి బాధలు లేకుండా చేసి పిల్లలు పాఠశాలకు హాజరయ్యేలా చూడడంతో పాటు పోషకాహార స్థితిని మెరుగుపరచడం, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం వంటి లక్ష్యాలతో సీఎం కేసీఆర్ పథకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నిర్మల్ నియోజకవర్గం సోన్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ముఖ్యమంత్రి ఆల్పాహారం పథకాన్ని ప్రారంభించి చిన్నారులకు అందించే అల్పాహారాన్ని దగ్గరుండి పరిశీలించారు. అనంతరం పిల్లలకు స్వయంగా బ్రేక్‌ఫాస్ట్ వడ్డించిన మంత్రి తాను కూడా చిన్నారులతో కలిసి అల్పాహారం తిన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మానవీయ కోణంలో పేద విద్యార్థులకు ప్రవేశపెట్టిందే సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకమని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామని వెల్లడించారు. విద్యాశాఖపై ప్రత్యేక శ్రద్ధవహిస్తున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ముంబైలో ఘోర అగ్నిప్రమాదం

ముంబై,అక్టోబర్6 దేశ ఆర్థిక రాజధాని ముంబైలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. గోరేగావ్‌లోని ఏడంతస్తుల భవనంలో శుక్రవారం తెల్లవారుజామున 3 గంటలకు భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. భవనం నుంచి మంటలు చెలరేగడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. ఈ ఘటనలో ఏడుగురు మరణించగా 50 మంది గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. అగ్నిమాపక యంత్రాలను రప్పించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అగ్నిప్రమాద ఘటనపై మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం ప్రకటించారు. ఇక అగ్నిప్రమాద ఘటనపై విచారణకు ఆదేశించామని అధికారులు తెలిపారు.

# కాంగ్రెస్, బిజెపిల నాయకుల మధ్య

### పోస్టర్ల రూపంలో విమర్శల పర్వం

న్యూఢిల్లీ,అక్టోబర్6 దేశంలో సార్వత్రిక ఎన్నికలకు చాలా సమయం ఉన్నది. అయినా పార్టీల మధ్య రాజకీయ వేడి రగులుతున్నది. పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ హీటెక్కిస్తున్నారు. అధికార విపక్షాలైన బీజేపీ , కాంగ్రెస మధ్య సామాజిక మాధ్యమాల్లోనూ పచ్చగడ్డివేస్తే భగ్గుమంటున్నది. ఇరుపార్టీల మధ్య ప్రస్తుతం పోస్టర్ వార్ కొనసాగుతున్నది. ప్రధాని మోదీని ఫొటోతో అతిపెద్ద అబద్ధాలకోరు ఎవరు? అంటూ సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్)లో కాంగ్రెస్ పార్టీ ఓ పోస్టర్‌ను విడుదల చేసింది. అదేవిధంగా బీజేపీ సమర్పిస్తున్న పీఎం నరేంద్ర మోదీ యాస్ జుమ్లా బాయ్ అంటూ మరో పోస్టర్‌ను ట్వీట్ చేసింది.

అయితే దీనికి ప్రతిగా కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ పది తలల రావణుడి రూపంలో ఉన్న పోస్టర్‌ను బీజేపీ తన అధికారిక ట్విట్టర్ హాండిల్‌లో ట్వీట్ చేసింది. దీనిపై పార్టీ సీనియర్ నేత జైరామ్ రమేశ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడి పట్ల హింసను ప్రేరేపించేదిగా ఉందని విమర్శించారు. కాగా, రాజకీయాలను ఏ స్థాయికి తీసుకుపోవాలనుకు ం టున్నారంటూ ప్రధాని మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ నిలదీశారు. మీ పార్టీ అధికారిక ట్విట్టర్ హాండిల్‌లో పోస్టు చేస్తున్న హింసాత్మక, రెచ్చగొట్టేలా ఉన్న ట్వీట్లను మీరు అంగీకరిస్తారా అంటూ ప్రశ్నించారు.

## విద్యా వ్యవస్థ సమూల ప్రక్షాళన




వికారాబాద్,అక్టోబర్6: గతంలో పాలకుల నిర్లక్ష్యానికి గురైన విద్యా వ్యవస్థను సీఎం కేసీఆర్ ప్రక్షాళన చేస్తున్నారని సమాచార, పౌర సంబంధా శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం శివారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో 27,147 పాఠశాలల్లో సీఎం అల్పాహార పథకం అమలు చేస్తామన్నారు. దీని ద్వారా 23 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లాలో నాలుగు పాఠశాలల్లో 602 మంది విద్యార్థులకు అల్పాహార పథకం ప్రారంభమైందని, దసరా నుంచి 1052 పాఠశాలల్లో 92,000 మంది విద్యార్థులకు సీఎం అల్పాహార పథకం అమలు చేస్తామన్నారు.

# సంపాదకీయం

## నిరంతర విద్యుత్ ప్రగతికి సంకేతం

తెలంగాణలో నిరంతర విద్యుత్ అన్నది ఒక విప్లవం. నిరంతర విద్యుత్ ఒక సస్య విప్లవం..ఓ సామాజిక విప్లవం..ఓ పారిశ్రామిక విప్లవం...ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ సాధించిన ప్రగతి కళ్లకు కనిపిస్తుంది. ఈ విషయంలో దేశంలోనే విద్యుత్ రంగం అగ్రగామిగా తెలంగాణ నిలుస్తుంది. వ్యవసాయ రంగానికి కూడా 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను ఉచితంగా ఇవ్వడం ద్వారా తెలంగాణ కొత్త చరిత్ర సృష్టించింది. ఇప్పటి వరకు ఈ ఘనతను ఏ రాష్ట్రం కూడా సాధించలేదు. ఇది ఎవరన్నా..కాదన్నా పచ్చి నిజం. కరెంట్ రావడం లేదు..తీగలు పట్టుకుంటారా అంటూ ఈ మధ్య సాగుతున్న సవాళు చూస్తుంటే.. మనమంతా ఓ సారి గతాన్ని తలచుకోవాలి. కెసిఆర్‌తో మనకు విభేదాలు ఉండవచ్చు.. ఆయనంటే మనకు ద్వేషం ఉండవచ్చు.. ఆయనంటే ఇష్టం లేకపోవచ్చు..కానీ విద్యుత్ సరఫరా జరగడం లేదన్న వాదనలో మాత్రం నిజం లేదు. ఏ పారిశ్రామిక వేత్తను పిలిచినా..రైతును పిలిచి అడిగినా..గృహిణులు ఎవరిని అడిగినా విద్యుత్ రావడం లేదని కానీ..అందడం లేదని కానీ చెప్పగలరా..అన్నదే ప్రశ్న. నిజంగా ఈ విషయంలో తెలంగాణ ప్రజలు చేసుకున్న అదృష్టం. మిక్సీల కోసం టైమ్ చూసుకోవడం లేదు. జిరాక్స్ సెంటర్లు మూతపడడం లేదు. పరిశ్రమల వాళ్లు ధర్నాలు చేయడం లేదు. పంపులు ఆగాయని రైతుల గగ్గోలు లేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు రోజుకి నాలుగు నుండి ఎనిమిది గంటల పాటు విద్యుత్ కోతలు చూసాం. పారిశ్రామిక రంగానికి వారానికి రెండుసార్లు పవర్ హాలిడేలు ఉండేవి. వ్యవసాయ రంగానికి గతంలో నాలుగు నుంచి ఆరు గంటల వరకు మాత్రమే విద్యుత్ సరఫరా అయ్యేది. 2014కి ముందు ట్రాన్స్‌ఫార్మర్లు పేలడం, మోటార్లు దగ్ధం కావడం వంటి ఫిర్యాదులు సర్వసాధారణ విషయం. అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో పాము కాటు, విద్యుదాఘాతానికి గురై రైతులు మరణించిన సంఘటనలు అనేకం. ఇంతటి మహత్తు తెలంగాణ విద్యుత్‌కు మాత్రమే ఉంది. పక్కనే ఉన్న ఆంధ్రాలో విద్యుత్ రావడం లేదన్న విమర్శలు గుర్తించాలి. దేశంలో అనేక రాష్ట్రాల్లోనూ ఇదే సమస్య ఉంది. నిరంతర విద్యుత్ అందించడం అంటే ప్రగతివైపు తోసుకుని వెళ్లడమన్నది గుర్తించాలి. పొరపాట్లు లేవని అనడం లేదు..కానీ విద్యుత్ రావడం లేదన్నదే సరికాదు. నిజానికి తెలంగాణ చరిత్ర తీసుకుంటే దశాబ్దాల తరబడి రైతులు కరెంట్ గోసలు అనుభవించారు. తెలంగాణ వస్తే ఈ ప్రాంతం అంతా అంధకారం అవుతుందని ఏకంగా ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రే శాపనార్థాలు పెట్టారు. రైతుల తలరాతను మార్చగలనన్న సంకల్పం ఉంటే నిరంతర విద్యుత్ సాధ్యమే అని కెసిఆర్ నిరూపించారు. రాజకీయక సంకల్పం ఉంటే ఎంతటి సమస్య అయినా తలవంచక తప్పదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా కరెంట్ కష్టాలు కొనసాగడం అర్థరహిత మని భావించిన ముఖ్యమంత్రి కెసిఆర్ విద్యుత్ సరఫరా మెరుగుదలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఇప్పుడు నాణ్యమైన విద్యుత్ సరఫరాలను అనుభవిస్తున్నమంతా దీనిని అంగీకరించాల్సిందే. నిజానికి రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వడం గొప్ప ఆలోచన. రైతులకు మేలు చేయడం కన్నా మించిన సంతృప్తి మరొకటి ఉండదు. రైతులతో పాటు అన్ని వర్గాలకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా జరుగుతున్నది. నేడు యావత్ దేశంలో కరెంటు కోతలు లేని ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా విద్యుత్ సంస్థలు, ఉద్యోగులు నిరంతరంగా శ్రమిస్తున్నారు. ఇందుకు విద్యుత్ శాఖను అభినందించాల్సిందే.



దాని ఫలితంగానే ఇప్పుడు అన్ని రంగాలకు 24 గంటల పాటు నిరంతరాయ విద్యుత్ అందించే రాష్ట్రంగా తెలంగాణ దేశంలో ముందున్నది. ఈ ప్రయోగాన్ని కనీసం పరిశీలించి..అమలు చేయాలని పక్క రాష్ట్రం ఎపి ప్రయత్నం చేయలేదు. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి పాలిత రాష్ట్రాలు కూడా ప్రయత్నించలేదు.

విద్యుత్ సరఫరా మెరుగ్గా ఉంటేనే పరిశ్రమలు నిలుస్తాయి...తరలివస్తాయి..పారిశ్రామికాభివృద్ధి జరుగుతుంది. ఇదే కెసిఆర్ ఆలోచన. అందుకే ఇవాళ తెలంగాణ పారిశ్రామిక పురోగతిలో విద్యుత్ కీలక భహూమిక పోషిస్తోంది. అలాగే రైతులకు సాగునీరు, ప్రజలకు మంచినీరు ఇవ్వడం సాధ్యమవుతుంది. విద్యుత్ తోనే అభివృద్ధి, జీవితాలు ఆధారపడి ఉన్నాయి. అందుకే ప్రస్తుత అవసరాలు తీరడంతో పాటు భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు విద్యుత్ ఉత్పత్తి పెంచుకునేలా.. కొత్త ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో రాష్ట్రంలో 26.96 లక్షల మంది రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని గర్వంగా చెప్పుకోవాలి. ఎత్తిపోతల పథకాలకు, మిషన్ భగీరథకు, కొత్తగా వచ్చే పరిశ్రమలకు అవసరమైన కరెంటు సరఫరా కోసం పక్కా ప్రణాళికతో విద్యుత్ సంస్థలు ముందుకు పోతున్నాయి. భవిష్యత్తులో మరో 13 వేల మెగావాట్ల విద్యుత్ సమకూర్చుకోవడం కోసం కొత్త విద్యుత్తు కేంద్రాలను నిర్మిస్తున్నారు. దీంతో 2022 నాటికి తెలంగాణలో 28 వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి వచ్చింది. అంతేగాకుండా రాష్ట్రంలోని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు సరఫరా, పంపిణీ వ్యవస్థలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం గత ఎనిమిదేళ్లలో చేస్తున్న కృషి అమోఘం. పెడుతున్న ఖర్చులను లెక్కచేయకుండా తెలంగాణ భవిష్యత్ తరాలకు నిరంతర విద్యుత్ హామీకి బాటలు వేశారు. తెలంగాణ విద్యుత రంగం చేసిన,చేస్తున్న ప్రయోగాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం అనడంలో సందేహం లేదు.

# నిరంతర విద్యుత్‌పై విపక్షాల రాజకీయం

## నిజాలు తెలుసుకుని మాట్లాడితే మంచిది – విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి ఆగ్రహం



హైదరాబాద్,అక్టోబర్6 విద్యుత్ విషయంలో విపక్షాలు ముఖ్యంగా కాంగ్రెస్ చేస్తున్న సవాళ్లకు జవాబివ్వడానికి తాము సిద్దంగా ఉన్నామని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. తమ ప్రధాన నినాదం కూడా రేపు ఇదేనని అన్నారు. కెసిఆర్ ఎంతో దూరదృష్టితో తీసుకున్న నిర్ణయం వెనక కఠోర పరిశ్రమ ఉందని అన్నారు. బజార్లో నిలబడి విద్యుత్ రావడం లేదని అనిపించగలరా అని విపక్షాలకు సవాల్ చేశారు. ఇకపోతే.. తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిందని అధికారులు తెలిపారు. 2014లో తెలంగాణ తలసరి విద్యుత్ వినియోగం 1110 యూనిట్లు కాగా, 2021 నాటికి 2012 యూనిట్లకు చేరుకుంది.

ప్రసార, పంపిణీ నష్టాలు 16.06 శాతం నుంచి 11.01 శాతానికి తగ్గాయి. రాష్ట్రం ఏర్పడే నాటికి సౌర విద్యుత్ సామర్థ్యం 73 మెగావాట్లు కాగా, ప్రస్తుతం 4950 మెగావాట్లకు చేరుకుంది. రైతులకు ఉచిత విద్యుత్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వం 2017 నుండి ఇప్పటి వరకు 5,96,642 మంది ఎస్‌సి వినియోగదారులకు, 3,21,736 ఎస్‌టి వినియోగదారులకు నెలకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తోంది. దీనిని కాదనగలమా అని మంత్రి అన్నారు. వినియోగదారులకు సరఫరా చేయబడిన ఉచిత విద్యుత్ కోసం మొత్తం ఖర్చు రూ. 656 కోట్లు అయ్యిందన్నారు. అదే విధంగా దాదాపు 29,365 నాయీబ్రాహ్మణుల సెలూన్లు, 56,616 లాండ్రీ షాపులకు నెలకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడంతో పాటు 6667 పౌల్ట్రీ యూనిట్లు, 491 పవర్ లూమ్‌లకు యూనిట్‌కు రూ.2 సబ్సిడీతో సరఫరా చేసినట్లు తెలిపారు. రైతులకు 24 గంటల పాటు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఫలితం దక్కాలంటే ఆటో స్టార్టర్లు వందశాతం తొలగించుకోవాల్సిన అవసరం ఉంది.

మొదట్లో పుష్కలంగా నీళ్ల పోసే బోర్లు పంట పొట్టకొచ్చేనాటికి భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల ఎండిపోయే పరిస్థితి వస్తుంది. కరెంటు అందుబాటులో ఉన్నా భూగర్భంలో నీరు లేక రైతులు నష్టపోవాల్సి వస్తున్నది. ఎక్కువ లోతున్న బోర్ల వల్ల తక్కువ లోతున్న బోర్లకు కూడా నష్టం వాటిల్లుతుంది. ఆటో స్టార్టర్లు పూర్తిగా తొలగించుకోకపోతే చివరికి 24 గం. కరెంటు సరఫరా ప్రతికూల ఫలితాలు ఇచ్చే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆటో స్టార్టర్లను తొలగించింది. రాష్ట్రం ఏర్పడే నాటికి 7,778 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఉండగా, సిఎం కెసిఆర్ తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాల వల్ల ప్రస్తుతం ఆ సంఖ్య 18,567 మెగావాట్లకు చేరుకుంది. రాష్ట్రంలో ఇంధన రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం 2022 ఆర్థిక సంవత్సరంలో రూ.1,500 కోట్లు పెంచి రూ. 12,727 కోట్లు కేటా యిం చింది. విద్యుత్ రంగం, ట్రాన్స్‌మిషన్, పంపిణీని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రూ. 38,070 కోట్లు ఖర్చు ఆర్థిక ప్రగతికి సూచిక. 2014-15లో విద్యుత్ తలసరి వినియోగం 1,356 యూనిట్లు, 2021 -22 నాటికి ఇది 2,126 యూనిట్లకు పెరిగింది దేశంలో తలసరి విద్యుత్ విని యోగం 1,255 యూనిట్లు. జాతీయ సగటు కంటే తెలంగాణ వినియోగం 69 శాతం ఎక్కువ. ఇవన్నీ కళ్లముందు కనిపిస్తున్న నిజాలన్నారు. దీనిని విస్మరించి రేవంత్ రెడ్డి లాంటి వాళ్లు చేసే విమర్శల్లో అర్థం లేదని జగదీశ్ రెడ్డి అన్నారు.

# చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనలు


## ఉమ్మడి జిల్లాలో కొనసాగుతున్న ఆందోళనలు



రాజమండ్రి,అక్టోబర్6: చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ చేపట్టిన నిరసన దీక్షలు శుక్రవారానికి 24వ రోజుకు చేరుకున్నాయి. ఉమ్మడి జిల్లాలో పలు ప్రాంతాల్లో నిరసనలు, ధర్నాలు కొనసాగుతున్నాయి. టీడీపీ పట్టణ అధ్యక్షుడు కడియాల రాఘవన్ తదితరులు దీక్షలు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో జగన్‌రెడ్డి చేస్తున్న కక్షపూరిత రాజకీయా లకు కాలం చెల్లే రోజులు దగ్గర పడ్డాయని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయు డు అక్రమ అరెస్టును నిరశిస్తూ టీడీపీ శ్రేణులు నిర్వహించిన కాగడాల ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, తెలుగు మహిళలు గ్రామంలోని ప్రధాన వీధులగుండా నిరశన ప్రదర్శన నిర్వహించి వైసీపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారంటూ పలుచోట్ల ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబును రాజకీయ కక్షలతో అరెస్టు చేశారంటూ మహిళా నేతలతో కలసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఏవిధమైన ఆధారాలు లేక పోయినప్పటికీ అన్యాయంగా చంద్రబాబును అరెస్టు చేశారని ప్రజలకు వివరించారు. పలు గ్రామాల్లో రైతులు, మహిళలు చేపట్టిన నిరసన రిలే నిరాహార దీక్షల్లో ప్రజలు పాల్గొన్నారు. రైతులు, మహిళలు పాల్గొన్నారు. టీడీపీకి చెందిన మహిళలు నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేయడంతో శాంతియ తంగా నిరసన తెలుపుతున్నాం.. నిరసన కార్యక్రమాలకు అడ్డుపడడం సరికాదంటూ పోలీసు హెచ్చరికలను తోసిపుచ్చారు. రాజకీయకక్షతో చంద్రబాబును అరెస్ట్ చేశారని ఆరోపించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. పలు గ్రామాల్లో మేము సైతం అంటూ మహిళలు ప్లకార్డులు ప్రదర్శించి, సైకో పోవాలి,

సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. పలువురు మహిళలు మాట్లాడుతూ చంద్రబాబు, లోకేష్ సభలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేసిందని, దీనికి రానున్న ఎన్నికల్లో మహిళలు తగిన బుద్ధి చెబుతార న్నారు. ప్రజలంతా జగన్ అరాచక పాలనను గమనిస్తున్నారని తెలిపారు. న్యాయపో రాటం చేస్తున్న టీడీపీ, జనసేన కార్యకర్తపై జగన్ ప్రభుత్వం కక్షపూరిత చర్యలు సరి కావన్నారు. ప్రజాస్వామ్యాన్ని వైసీపీ ప్రభుత్వం ఖూనీ చేస్తుందని మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నారాచం ద్రబాబుపై కుట్రలుపన్ని అక్రమకేసులు బనాయించారని విమర్శించారు. గ్రామాల్లో చంద్రబాబు అక్రమ అరెస్టుకు పెద్దఎ త్తున మహిళలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని మహిళ ఆధ్వర్యంలో బస్సుయాత్ర కూడా చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలవద్దకు మహిళలు సమిష్టిగా వెళ్లి సంఘీభావం తెలుపుతామన్నారు.

# ఓదార్పు ఓ అద్భుత ఔషధం !



హైదరాబాద్,అక్టోబర్6'మాన్సుర్చ్ ఫర్ మీనింగ్ రచయిత విక్టర్ ఫ్రాంకిల్ గొప్ప మానసిక వైద్య నిపుణుడిగా పేరు గడించాడు. ఆయనకోరోజు అర్ధరాత్రిపూట ఓ మహిళ ఫోన్ చేసింది. తాను ఆత్మహత్య చేసుకో బోతున్నట్లు చెప్పింది. జీవితంలో తాను సర్వస్వాన్నీ కోల్పోయానని, ఇక బత కాలని లేదని చెప్పింది.ఆమెను అనున యిస్తూ విక్టర్ దారుణమైన ఆ నిర్ణయానికి గల కారణాలను రాబట్టాడు. జీవితం ఎంత విలువైనదో వివరిస్తూ ఆమె తన సమస్యలను ఎలా అధిగమించవచ్చో చెప్పాడు. బతకడానికి ఎన్ని రకాల దారులున్నాయో చెబుతూ ఆమెతో చాలా సేపు చర్చిం చాడు.చాలా రోజుల తరవాత ఆమె విక్టర్ను కలిసింది. తాను చెప్పిన ఏ అంశం ఆమెను ఓదార్చిందో, ఏ అంశం బాగా నచ్చి తన ఆలోచనను మార్చుకొనేలా చేసిందో- తెలుసుకోవచ్చా... అని విక్టర్ ప్రశ్నిం చాడు.'తీవ్రమైన నిరాశలో మునిగి పోయి, చావుబతుకులమధ్య సతమతమ వుతున్న నాతో మీరంతసేపు ఓపికగా మాట్లాడటమే నాకు ఆశ్చర్యాన్ని కలిగి చింది. బతుకుమీద ఆశను పుట్టిం చింది' అని బదులిచ్చిం దామె.సాటి మనిషికి సాయం చేయలేకపోయినా, కనీసం వారి కష్టాన్ని ఓపికతో విని, నాలుగు మంచి మాటలతో, ఓ చక్కని ఓదార్పుతో, ఓ చల్లని స్పర్శతో మనం భరోసా ఇవ్వగలిగితే ఒక జీవితాన్ని నిలబెట్టగలుగుతాం. ఇది బాహ్య ప్రేరణకు ఉదాహరణ. బతకడమే కాదు, నలుగురినీ బతికించాలన్న ఆలోచనతో జీవించడమే మనిషి బతుక్కి పరమార్థం... ఇవాళ చాలా మందిలో ఏదో ఒక సందర్భంలో ఉదయిస్తూనే ఉంటుంది ఈ ప్రశ్న. అవును ఎవరిని నమ్మాలి, ఎవరిని నమ్మకూడదు. మానవ జీవన ప్రస్థానమంతా నమ్మకం మీదనే ఆధారపడి ఉంది. మన కుటుంబ వ్యవస్థ, వృత్తి ఉద్యోగాల నిర్వహణ, వాణిజ్యం, పరిపాలన, అనుబంధం- అంతా నమ్మకం మీదనే ఆధారపడి ఉంది. నమ్మకం అమ్మకమైతే । పతనమే, పరాజయమే!మనిషి నమ్మి మోసపోతే కలిగే బాధ, అనుభవించే వ్యధ వర్ణనాతీతం. మరి నమ్మకుండా మనిషి మనుగడ సాధించేది ఎలా? నమ్మడం అని వార్యం. నమ్మకం ఒక్కొక్కప్పుడు సంతోషాన్ని విజయాన్ని, ఖ్యాతిని కలిగిస్తుంది. నమ్మకం వమ్ము అయినప్పుడు తీరని శోకంలో ముంచేస్తుంది. అగాధంలోకి తోసేస్తుంది. మరి ఎవరిని నమ్మాలి, ఎవరిని నమ్మకూ డదు? ఇది చాలా క్లిష్టమైన సమస్య. అనుభవించిన తరవాతే తెలుస్తుంది సమస్యకు పరిష్కారం. సమాజంలో నమ్మి సంతసించి నవారూ ఉన్నారు. నమ్మి చెడిపోయినవారూ ఉన్నారు. మన వేదాలు, శాస్త్రాలు, పురా ణాలు, ఉపనిషత్తులు ధర్మాన్నే నమ్ముకొమ్మని చెబుతున్నాయి. పంచభూతాత్మకమైన ఈ సృష్టిని ప్రకృతిని నమ్మమనీ ఆరాధించమనీ చెబుతున్నాయి. దైవ స్వరూపమైన ఈ కాలాన్ని నమ్మమని చెబుతున్నాయి. దేశకాల పరిస్థితులను గ్రహించి, తదనుగుణంగా నడుచుకోవడమే ధర్మం.

# చంద్రబాబు అరెస్ట్ తాత్కాలికమే

- చంద్రబాబు విడుదల కావడం ఖాయం
-వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యం
-మాజీ మంత్రి గోరంట్ల బుచ్చయ్య చౌదరి



రాజమండ్రి,అక్టోబర్6 ఎన్ని కుయుక్తులు పన్నినా వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయాన్ని వైసీపీ అడ్డుకోలేదని, రాబో యేది టీడీపీ ప్రభుత్వమేనని టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గోరంట్ల బుచ్చయ్య చౌదరిపేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టుతో ఆనందం తాత్కాలికమేనని వైసిపి గుర్తించాలని అన్నారు.

కేవలం 270 కోట్ల అవినీతి ఆరోపణలకే చంద్రబాబును నెలరోజులుగా రిమాండ్‌లో ఉంచారని 43వేల కోట్ల అవినీతి రుజువైన జగన్‌రెడ్డిని ఈ లెక్కన 11 సంవత్సరాలపాటు జైలులో ఉంచాలని అన్నారు. వైసీపీ అధికారం చేపట్టిన నాటి నుంచి టీడీపీపై కక్ష సాధించడం అక్రమ కేసులు పెట్టడం మినహా సాధించింది ఏమీలేదన్నారు. జగన్‌రెడ్డి మరిన్ని కుట్రలకు పెద్దల సలహాలు తీసుకోవడానికేనని అన్నారు. జగన్‌రెడ్డి జైలుకు వెళ్లినపుడు ప్రజలు స్పందించలేదని ఇపుడు బాబును అక్రమంగా జైలుకు పంపితే దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా నిరశనలు తెలుపుతున్నారని అదే బాబు నిజాయితీకి నిదర్శనమన్నారు.

ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా ప్రజల మధ్యకు వస్తారని ప్రజాభిమానంతో టీడీపీ ఘన విజయంసాధిస్తుందని చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని పేర్కొన్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని, ప్రజలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ప్రజలు చంద్రబాబు అరెస్ట్‌ను చంద్రబాబు అరెస్ట్‌ను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ హక్కులకోసం న్యాయం కోసం నిరసనలు, ధర్నాలు చేస్తున్నారని వైసీపీ ప్రభుత్వం వారి హక్కులను కాలరాస్తూ నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై ఎలాంటి సాక్ష్యాలు లేకుండా అక్రమ కేసులు పెట్టి జైల్లో నిర్బంధించటం దుర్మార్గమన్నారు. టీడీపీ పార్టీ మిత్రపక్షాలైన జనసేన, సీపీఎం, దళిత సం ఘాలపైన కక్షసాధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి న్యాయపోరాటం చేస్తుంటే సంఘీభావం తెలి యజేయడానికి అమరావతి రైతులను అడ్డుకోవడం హేయమైన చర్య అన్నారు. పోలీసులు, రాజ్యాంగాన్ని కాపాడాల్సిన వారు రాజకీయపార్టీకి కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. మంత్రి రోజా తెలుగుదేశం పార్టీ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని భువనేశ్వరిపైన తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు వి.అనీత, మాజీ మంత్రి పీతల సుజాతపైన అనుచిత వ్యాఖ్యలు చేసిన రోజాకి అప్పుడు మహిళలు గుర్తురాలేదా, ఇప్పుడు మహిళ అని చూడకుండా సోషల్ మీడియాలో విమర్శించారని [illegible] సమంజసం అన్నారు.

## సోషల్ మీడియాను షేక్ చేస్తోన్న హనీ రోజ్



నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన వీరసింహారెడ్డి తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది అందాల ముద్దుగుమ్మ హనీ రోజ్. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ లో బాలకృష్ణ మరదలిగా నటించి మెప్పించింది హనీ రోజ్. అందంతోనే కాదు అభినయంతో ఆకట్టుకుంది హనీ రోజ్. ఆ తర్వాత ఈ చిన్నది తెలుగులో పెద్దగా నటించలేదు. మొదటి తో ఆకట్టుకున్న హనీ రోజ్. నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన వీరసింహారెడ్డి తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది అందాల ముద్దుగుమ్మ హనీ రోజ్. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ లో బాలకృష్ణ మరదలిగా నటించి మెప్పించింది హనీ రోజ్. అందంతోనే కాదు అభినయంతో ఆకట్టుకుంది హనీ రోజ్. ఆ తర్వాత ఈ చిన్నది తెలుగులో పెద్దగా నటించలేదు. మొదటి తో ఆకట్టుకున్న హనీ రోజ్. ఆతర్వాత తెలుగులో నటించలేదు హనీ రోజ్. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది హనీ రోజ్. రోజు రకరకాల ఫోటోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుకుంటుంది . తాజాగా హనీ రోజ్ షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. ప్రస్తుతం మలయాళంలో లు చేస్తోంది హనీ రోజ్. ఇదిలా ఉంటే త్వరలోనే ఓ తెలుగు లో హనీ నటించనుందని తెలుస్తోంది.

# సర్జరీ వికటించి నటి జాక్వెలిన్ మృతి



సినిమా ఒక గ్లామర్ ప్రపంచం. ఇక్కడ అందం ఉన్నన్ని రోజులే అవకాశాలు.. అవకాశాలు వస్తేనే డబ్బు, పేరు. దీనికోసం హీరోయిన్స్ ఎన్ని కష్టాలు పడతారో అందరికీ తెల్సిందే. జిమ్, యోగా అని న్యాచురల్ కష్టంతో పాటు.. సర్జరీలు కూడా చేయించుకొని ఎప్పటికప్పుడు అందాన్ని మెరుగుపర్చుకోవాలని చూస్తూ ఉంటారు. ఆయా ఆరాటమే.. చాలామంది హీరోయిన్స్ ప్రాణాలను బలితీస్తోంది. అందాన్ని మరింత మెరుగుపరుచుకోవడానికి సర్జరీలు చేయించుకుంటూ .. అవి వికటించి ఎంతోమంది నటీమణులు కన్నుమూశారు. తాజాగా మరో నటి సర్జరీ వికటించి మృతి చెందింది. అర్జెంటీనాకు చెందిన మాజీ అందాల సుందరి, నటి జాక్వెలిన్ కరీరీ ఇక్కడవారికి తెలియకపోవచ్చు కానీ, అర్జెంటీనా లో ఆమె ఎంతో ఫేమస్. ఎన్నో మంచి సినిమాల్లో నటించి మెప్పించింది. ఇక జాక్వెలిన్.. తన అందాన్ని మరింత మెరుగుపర్చుకుపోవాలని ఈ మధ్యనే ఒక సర్జరీ చేయించుకుంది. అయితే ఆ సర్జరీ జరిగే సమయంలో ఆమె శరీరంలో రక్తం గడ్డకట్టడంతో ప్రాణాలు విడిచింది. అక్టోబర్ 1 న ఈ ఘటన చోటుచేసుకోగా.. నేడు ఈ విషయాన్నీ కుటుంబ సభ్యులు అధికారికంగా ప్రకటించారు.

## సుశాంత్ మరణం నన్ను కుంగదీసింది


బాలీవుడ్ హీరో సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణించి ఈ ఏడాది జూన్ 13కి మూడేళ్లు పూర్తయింది. ఇప్పటికీ అతని కేస్ ఓ మిస్టరీగానే మిగిలిపోయింది. సుశాంత్ మరణం విషయంలో అతని స్నేహితురాలు రియా చక్రవర్తి ఎన్నో విమర్శలు ఎదుర్కొంది. ఆమె కారణంగానే సుశాంత్ ఆత్మహత్య చేసుకున్నాడనే రూమర్లు కూడా వచ్చాయి. పోలీసులు పలుమార్లు విచారించారు కూడా. ఇప్పటికీ ఆ కేసు ఓ కొలిక్కి రాలేదు. ఇంతకాలం మీడియాకు దూరంగా ఉన్న ఆమె తాజాగా ఓ వేడుక కారణంగా మీడియా ముందుకొచ్చింది. సశాంత్ మరణం తరువాత జీవితం పూర్తిగా మారిపోయింది అని తెలిపింది. ఆ మేరకు ఆమె మాట్లాడుతూ “జీవించాలనే సంకల్పం చాలా పెద్దది. మనం మనుషులం కాబట్టి జీవితంలో ఏది జరిగినా ముందుకు వెళ్లక తప్పదు. నా జీవితంలో ముఖ్యమైన వ్యక్తి సుశాంత. అతన్ని కోల్పోయాను. ఆ విషాదం నుంచి నేను సాధారణ స్థితికి రావడానికి చాలా సమయం పట్టింది. మెయిన సీ?ట్రమ్ మీడియా, సోషల్ మీడియాలో నాపై ఎన్నో కథనాలు వచ్చాయి. అవి నన్ను కుంగదీయడంతోపాటు ఎంతో నష్టపోయేలా చేశాయి. చివరికి నేను ఏడవడానికీ వాళ్లు నాకు సమయం ఇవ్వలేదు. ఎన్నో సంఘర్షణలను దాటి ఇక్కడిదాకా వచ్చాను. ఇక సుశాంత్ లేని లోటు ఎప్పటికీ తీర్చలేనిది. నా జీవితమంతా అతడిని మిస్ అవుతూనే ఉంటాను. నా స్నేహితుడు, సహచరుడు లేకుండా జీవించడం చాలా కష్టంగా ఉంది. కానీ, ముందుకు వెళ్లక తప్పదు. మా నాన్న భారత సైన్యంలో పనిచేశారు. కష్టాలకు కుంగిపోకుండా ఉండాలని, వాటిని అధిగమించే ప్రయత్నిస్తూనే ఉండాలని ఆయన మాకు నేర్పించారు. ఆ ధైర్యంతోనే ముందుకు సాగుతున్నా. ‘ అని రియా చక్రవర్తి అని అన్నారు.






# స్టోరీ డిమాండ్ మేరకే రెండో భాగం

దేవర రెండు భాగాలుగా రావడం కన్ఫర్మ్ అయిపోయింది. ఇన్నాళ్లూ గాసిప్‌గానే ఉన్న ఈ న్యూస్‌పై క్లారిటీ ఇచ్చారు కొరటాల శివ. మరి దేవర 2 పార్ట్స్ తారక్ ఫ్యూచర్ ప్రాజెక్ట్స్‌పై ఎలాంటి ప్రభావం చూపించబో తున్నాయి..? ఇటు వార్ 2తో పాటు అటు ప్రశాంత్ నీల్ ల డేట్స్ విషయంలో ఇబ్బందులు రానున్నాయా..? దీన్ని ఎన్టీఆర్ ఎలా బ్యాలెన్స్ చేయబోతున్నారు..? దర్శకులందరి చూపు ఇప్పుడు సీక్వెల్స్‌పై పడుతుంది. రెండు భాగాలుగా లు చేయడం అనేది కామన్ అయిపోయింది. దేవర రెండు భాగాలుగా రావడం కన్ఫర్మ్ అయిపోయింది. ఇన్నాళ్లూ గాసిప్‌గానే ఉన్న ఈ న్యూస్‌పై క్లారిటీ ఇచ్చారు కొరటాల శివ. మరి దేవర 2 పార్ట్స్ తారక్ ఫ్యూచర్ ప్రాజెక్ట్స్‌పై ఎలాంటి ప్రభావం చూపించబ తున్నాయి..? ఇటు వార్ 2తో పాటు అటు ప్రశాంత్ నీల్ ల డేట్స్ విషయంలో ఇబ్బందులు రానున్నా యా..? దీన్ని ఎన్టీఆర్ ఎలా బ్యాలెన్స్ చేయబోతున్నారు..? దర్శకులందరి చూపు ఇప్పుడు సీక్వెల్స్‌పై పడుతుంది. రెండు భాగాలుగా లు చేయడం అనేది కామన్ అయిపోయింది. తాజాగా దేవర కూడా 2 పార్ట్స్ అంటూ కన్ఫర్మ్ చేసారు కొరటాల శివ. స్టోరీ డిమాండ్ మేరకే రెండో భాగం చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ లెక్కన తారక్ ఖాతాలో మరో చేరినట్లే.. అంటే దేవర కోసం మరో ఏడాదైనా అందుబాటులో ఉండాల్సిందే.
ఎన్టీఆర్ డేట్స్ ఇచ్చింది కేవలం దేవరకు మాత్రమే.. అది కూడా జనవరి లోపు పూర్తవుతుందని అంచనా వేసారు అభిమానులు. ఆ తర్వాత వార్ 2, ప్రశాంత్ నీల్ లతో తారక్ బిజీ అవుతారని అనుకున్నారంతా. కానీ సడన్‌గా దేవర 2 రావడంతో.. డేట్స్ మరో ఆర్నెల్లైనా ఎక్స్‌ట్రా ఇవ్వాల్సిందే. ఈ ప్రభావం ఇటు వార్ 2తో పాటు ప్రశాంత్ పై పడక తప్పదు. ఈ మధ్యే హైదరాబాద్ వచ్చి ఎన్టీఆర్‌ను కలిసారు వార్ 2 దర్శకుడు అయన్ ముఖర్జీ. అన్నీ కుదిర్తే డిసెంబర్ నుంచి షూటింగ్ అనుకున్నారు. మరోవైపు 2024 మే తర్వాత తారక్ సెట్స్‌పైకి వస్తుందని చెప్పారు ప్రశాంత్ నీల్. ఇంత బిజీ షెడ్యూల్‌లో దేవర 2 పూర్తి చేసి.. వార్ 2, ప్రశాంత్ లకు ఎన్టీఆర్ డేట్స్ ఎప్పుడిస్తారనేది ఆసక్తికరంగా మారిందిప్పుడు.



# ప్రభాస్ భార్య, పిల్లలను చూశారా ?..

## ఫ్యాన్స్ చేసిన పని చూస్తే షాకవ్వాల్సిందే..

టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ అంటే ముందుగా గుర్తొచ్చే పేరు ప్రభాస్. ఆయన పెళ్లి వార్త కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు.ఇప్పటికే ప్రభాస్ పెళ్లి గురించి అనేక రూమర్స్ సోషల్ మీడియాలో వైరలయ్యాయి. ఫలానా అమ్మాయితో డార్లింగ్ ఏడడుగులు వేయబోతున్నారంటూ టాక్ నడిచింది. అప్పట్లో బాహుబలి తర్వాత పెళ్లి చేసుకుంటాడు అనుకున్నారు. కానీ ప్రభాస్ మాత్రం పెళ్లి అనే మాట ఎత్తకుండా వరుస లు చేసుకుంటూ ఫుల్ బిజీగా ఉన్నాడు. బాహుబలి సిరీస్ తర్వాత సాహెూ, రాధేశ్యామ్, ఆదిపురుష్ చిత్రాలతో అడియన్స్ ముందుకు వచ్చాడు ప్రభాస్. ఈ మూవీ లు ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేకపోయాయి. కానీ అదిపురుష్ షూటింగ్ సమయంలో బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ తో ప్రేమ అంటూ వినిపించాయి. కానీ వాటిలో ఏమాత్రం నిజం లేదని బీటౌన్ బ్యూటీ కొట్టిపారేసింది. ప్రభాస్? మాత్రం రూమర్స్ పై స్పందించలేదు.అయితే ముందు నుంచి ప్రభాస్ పెళ్లి అనుష్కతో జరిగితే బాగుంటుందని ఆశపడుతుంటారు ఫ్యాన్స్. గతంలో వచ్చిన బిల్లా, మిర్చి చిత్రాలలో వీరిద్దరి కెమిస్ట్రీ అడియన్స్ కు తెగ నచ్చేసింది. ఈ ఆన్ స్క్రీన్ జంటకు ప్రత్యేకంగా ఫ్యాన్స్ కూడా ఉన్నారు.

ఆన్ స్క్రీన్ లోనే కాదు.. ఆఫ్ స్క్రీన్ లోనూ వీరిద్దరి మధ్య మంచి స్నేహం ఉంది. దీంతో వీరిద్దరూ రియల్ లైఫ్ లో జోడి అయితే బాగుంటుందని అనుకున్నారు. అయితే ప్రభాస్ పెళ్లి గురించి ఎంతగానో ఎదురుచూస్తున్న ఫ్యాన్స్ ఇప్పుడ టెక్నాలజీ సాయంతో అతడికి ఓ ఫ్యామిలీని క్రియేట్ చేశారు. ప్రస్తుతం నెట్టింట ప్రభాస్ భార్య, పిల్లల ఫోటోస్ వైరలవుతున్నాయి. కంగారు పడకండి.. ప్రభాస్ భార్య, పిల్లలు అంటే నిజమైనవారు కాదు.. ఏఐ క్రియేషన్స్.ఆర్టిఫిషియల్ టెక్నాలజీ ఉపయోగించి ప్రభాస్, అనుష్కకు పెళ్లి జరిగినట్లుగా వీరికి ఒక పాప, బాబు ఉన్నట్లుగా ఫోటోస్ డిజైన్ చేశారు. ప్రస్తుతం ఈ ఫోటోస్ నెట్టింట షేర్ చేస్తూ చ%ూతీఝఅబంఫ్ట్రఝ% అంటూ ట్యాగ్ ట్రెండ్ చేస్తున్నారు.